1st Happy Work Anniversary. Year

షణ్ముఖ
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

RNI : APTEL / 2023 / 89152

Good for Health
Best for Readers

సంపుటి : 2 సంచిక : 164 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ శుక్రవారం 02 మే 2025 పేజీలు 8 : వెల 3/–ఒంగోలు

VOLUME : 02 ISSUE : 164 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Friday 02 May 2025 PAGES : 8 PRICE : 3/-


## శ్రామికులందరికీ రూ. 3 లక్షల నుంచి రూ. 30 లక్షల వరకు ఉచిత ప్రమాద బీమా సౌకర్యం

మేడే సందర్భంగా శ్రామికులతో పవన్ ముఖాముఖి

కూలీలను ఇకపై 'ఉపాధి శ్రామికులు'గా పిలవాలని సూచన

పని ప్రదేశంలో మరణిస్తే పరిహారం రూ. 50 వేల నుంచి రూ. 2 లక్షలకు పెంచుతున్నామని ప్రకటన



(షణ్ముఖ వెలుగు, అమరావతి, మే 1)

దేశ నిర్మాణంలో శ్రామికుల పాత్ర అత్యంత కీలకమని, వారు లేకపోతే అభివృద్ధి సాధ్యం కాదని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. కార్మిక దినోత్సవం (మేడే) పురస్కరించుకుని ఈరోజు ఆయన శ్రామికులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి ప్రసంగిస్తూ, శ్రామికుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని భరోసా ఇచ్చారు. ఇకపై కార్మికులను 'కూలీలు' అని కాకుండా 'ఉపాధి శ్రామికులు' అని గౌరవంగా సంబోధించాలని పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. కష్టపడి పనిచేసే వారికే అత్యధిక గౌరవం దక్కాలని అన్నారు. 'డిగ్నిటీ ఆఫ్ లేబర్' అనేది చాలా ముఖ్యమని, కండలు కరిగించి పనిచేసే శ్రామికులు లేకపోతే దేశంలో ఎలాంటి ప్రగతి ఉండదని చెప్పారు. తాము ఓట్ల కోసం కాకుండా సేవా దృక్పథంతో పనిచేస్తున్నామని, మూగజీవాల దాహార్తిని తీర్చడానికి కూడా పంచాయతీరాజ్ శాఖ చర్యలు చేపట్టిందని తెలిపారు. ఉపాధి హామీ పథకం కింద పనిచేసే శ్రామికుల సంక్షేమానికి తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని పవన్ కల్యాణ్ అన్నారు. ఇందులో భాగంగా, పని ప్రదేశంలో ప్రమాదవశాత్తూ మరణించిన ఉపాధి శ్రామికుడి కుటుంబానికి అందించే పరిహారాన్ని రూ. 50 వేల నుంచి రూ. 2 లక్షలకు పెంచుతున్నట్లు కీలక ప్రకటన చేశారు. అంతేకాకుండా, ఉపాధి శ్రామికులందరికీ మిగతా 2లో

## ఇది నరేంద్రమోదీ ప్రభుత్వం.. ఎవరినీ వదిలిపెట్టదు

ఉగ్రవాదంపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా కఠిన హెచ్చరిక

పిరికిపంద దాడులతో గెలిచామని భ్రమ పడవద్దని వ్యాఖ్య



ఇది నరేంద్ర మోదీ ప్రభుత్వమని, ఎవరినీ ఉపేక్షించబోమని స్పష్టీకరణ

దేశం నుంచి ఉగ్రవాదాన్ని పూర్తిగా నిర్మూలిస్తామని దృఢ సంకల్పం

ఉగ్రవాదానికి పాల్పడిన వారికి తగిన శిక్ష తప్పదని పునరుద్ఘాటన మిగతా 2లో

## రూ.90 వేల కోట్ల ప్రాజెక్టుల్ని సమీక్షించిన మోదీ

(షణ్ముఖ వెలుగు, ఢిల్లీ,మే 1)

ప్రధానమంత్రి నరేంద్రమోదీ 46వ ప్రగతి (ప్రొయాక్టివ్ గవర్నెన్స్ అండ్ టైమ్‌లీ ఇంప్లిమెంటేషన్) సమావేశంలో పాల్గొని దేశంలోని వివిధ ప్రాంతాల్లో రూ 90 వేల కోట్లతో చేపట్టిన 8 పథకాల అమలును సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన ప్రధానమంత్రి మాతృ వందన యోజన పథకం అమలులో తలెత్తిన ఫిర్యాదుల పరిష్కారాన్నీ పరిశీలించారు. ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల్ని గుర్తించడానికి బయోమెట్రిక్ ఆధారిత ఆధార్ నిర్ధారణ, పరిశీలన పద్ధతుల్ని తు.చ. తప్పకుండా పాటించాలని ఆయన ఆదేశించినట్టు ఒక అధికారిక ప్రకటన వెల్లడించింది. ప్రగతి అనేది కేంద్ర రాష్ట్ర మిగతా 2లో



# అమరావతి రైతులను కోటీశ్వరులను చేస్తున్నాం

ఆత్మకూరు నుంచి 11 ఎంఎస్ఎంఈ పార్కులను ప్రారంభించిన సీఎం

కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని వ్యాఖ్య

అమరావతిలో భూముల విలువ పెరిగిందన్న చంద్రబాబు



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మే 1)

మేడే సందర్భంగా శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఆత్మకూరులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన 11 ఎంఎస్ఎంఈ పార్కులను ప్రారంభించి, రాష్ట్రంలోని కార్మికులు, అభివృద్ధి ప్రణాళికలపై కీలక వ్యాఖ్యలు చేశారు. దేశంలో అత్యధికంగా అసంఘటిత కార్మికులే ఉన్నారని, గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలో వారు అనేక కష్టనష్టాలకు గురయ్యారని అన్నారు. ఇసుక ద్వారా ప్రభుత్వానికి వేల కోట్ల రూపాయల ఆదాయం సమకూరే అవకాశం ఉన్నప్పటికీ, నిర్మాణ రంగాన్ని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఆ ఆదాయాన్ని వదులుకుని ఉచితంగా ఇసుకను సరఫరా చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు.

దీనికి తోడుగా నాలా చట్టాన్ని కూడా రద్దు చేసినట్లు ఆయన వెల్లడించారు. కార్మికుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, వారి ఆరోగ్య అవసరాల కోసం కర్నూలు, గుంటూరులలో వంద పడకల సామర్థ్యంతో ప్రత్యేక ఆసుపత్రులను నిర్మిస్తున్నామని వివరించారు. రాజధాని అమరావతి నిర్మాణం ద్వారా ఆంధ్ర యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు కల్పించడమే తమ లక్ష్యమని చంద్రబాబు పేర్కొన్నారు. రాజధాని నిర్మాణం కోసం రైతులు స్వచ్ఛందంగా తమ భూములను ప్రభుత్వానికి అప్పగించారని గుర్తుచేశారు. ఆ భూములను అభివృద్ధి చేసి, కొంత భాగాన్ని తిరిగి రైతులకే ఇవ్వడం ద్వారా మిగతా 2లో

## పహల్గాంలో కొన్ని రోజుల ముందునుంచే పాగా.. నాలుగు చోట్ల రెక్కీలు..



(షణ్ముఖ వెలుగు, ఢిల్లీ,మే 1)

జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రవాదులు కొన్ని రోజుల ముందునుంచే పాగా వేసి.. పక్కా ప్రణాళికతో దాడి చేసినట్లు దర్యాప్తులో తేలింది. ఏప్రిల్ 22 ఘటన అనంతరం దర్యాప్తు బృందాలు టెర్రరిస్టులకు క్షేత్ర స్థాయిలో సహకరించిన ఓవర్ గ్రౌండ్ వర్కర్స్‌ను పెద్ద సంఖ్యలో అరెస్టు చేశాయి. వీరిలో ఒకరు ఈ విషయాన్ని ధ్రువీకరించారు. దర్యాప్తు బృందంలో భాగమైన సీనియర్ అధికారులు ఈ విషయాన్ని వెల్లడించారు. ఉగ్రవాదులు ఏప్రిల్ 15వ తేదీనే పహల్గాంకు చేరుకొన్నారు. ఆ తరవాత వారు నాలుగుచోట్ల రెక్కీలు నిర్వహించారు. వీటిలో బైసరన్ వ్యాలీ, అరు వ్యాలీ, స్థానిక అమ్యూస్‌మెంట్ పార్క్, బేతాబ్ వ్యాలీ ఉన్నాయి. వీటిల్లో చాలాచోట్ల భద్రతా ఏర్పాట్లు ఉండటంతో వారు దాడులు చేయడానికి వెనుకంజ వేశారు. ఈ ఉగ్రవాదులకు క్షేత్రస్థాయిలో దాదాపు 20 మంది సహకరించినట్లు జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) గుర్తించింది. వీరిలో చాలామందిని ఇప్పటికే అరెస్టు చేసింది. మిగిలిన వారు నిఘా నీడలో ఉన్నారు. మహారాష్ట్రలోని జాల్నాకు చెందిన పర్యాటకుడు ఆదర్శ్ రౌత్ ఇటీవల కశ్మీర్ పర్యటనకు వెళ్లగా.. తాను పహల్గాం దాడికి ముందురోజు అక్కడే ఒక అనుమానిత వ్యక్తితో మాట్లాడినట్లు వెల్లడించారు. ఎన్ఐఏ విడుదల చేసిన ఉగ్రవాదుల ఊహాచిత్రాలను చూశాక తన అనుమానం మరింత బలపడినట్లు తెలిపారు. ఇలాంటి అనుభవాన్ని పుణేలో స్థిరపడిన మలయాళ సామాజిక వేత్త కూడా వెల్లడించారు. తాము బేతాబ్ వ్యాలీలో తీసిన వీడియోలో ఇద్దరు ఉగ్రవాదులు సంచరిస్తున్నట్లు రికార్డైందని వెల్లడించారు. ఉగ్రవాదులకు సాయం చేసిన క్షేత్రస్థాయిలోని సానుభూతిపరులే అత్యంత కీలక పాత్రను పోషించినట్లు నిఘా సంస్థలు చెబుతున్నాయి. వీరే వారికి అవసరమైన సమాచారం, ప్రయాణ ఏర్పాట్లు చేసినట్లు గుర్తించారు. ఉగ్రదాడికి ముందు ఈ ప్రాంతంలో రెండు శాటిలైట్ ఫోన్లు వాడిన సంకేతాలను దర్యాప్తు బృందాలు గుర్తించాయి. మొత్తం 2,500 మందిని ఈ దాడికి సంబంధించి ప్రశ్నించాయి. వీరిలో 186 మంది ఇప్పటికీ దర్యాప్తు బృందాల కస్టడీలో ఉన్నారు.

**పహల్గాం చేరుకొన్న ఎన్ఐఏ చీఫ్ :** ఉగ్రదాడి దర్యాప్తును పర్యవేక్షించడానికి ఎన్ఐఏ చీఫ్ సదానంద దాటే పహల్గాం చేరుకొన్నారు. ఆయనతోపాటు పలువురు ఐజీలు, డీఐజీలు కూడా ఉన్నారు. బైసరన్ లోయకు వెళ్లి అక్కడి పరిస్థితులను కూడా స్వయంగా చూడనున్నారు.

**ఉగ్రవాదులు ఇంకా దక్షిణ కశ్మీర్లోనే..** పహల్గాం దాడికి పాల్పడిన ఉగ్రవాదులు మిగతా 2లో

## పహల్గామ్ ఉగ్రదాడిపై పిల్.. సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

పహల్గామ్ ఉగ్రదాడిపై న్యాయ విచారణ కోరిన పిటిషన్ తిరస్కరణ

ఇది అత్యంత క్లిష్ట సమయం, ఇలాంటి వ్యాజ్యాలు తగవని కోర్టు వ్యాఖ్య

భద్రతా బలగాల స్థైర్యాన్ని దెబ్బతీసే చర్యలు వద్దని పిటిషనర్‌కు హితవు

ఉగ్రవాద ఘటనల విచారణకు న్యాయమూర్తులు నిపుణులు కారని స్పష్టీకరణ

కోర్టు సూచనతో వ్యాజ్యాన్ని వెనక్కి తీసుకున్న పిటిషనర్

(షణ్ముఖ వెలుగు, ఢిల్లీ,మే 1)

జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్ వద్ద ఇటీవల జరిగిన ఉగ్రవాద దాడి ఘటనపై న్యాయ విచారణ జరిపించాలని కోరుతూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని (పిల్) సుప్రీంకోర్టు తిరస్కరించింది. ఈ సందర్భంగా అత్యున్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. ఇది చాలా క్లిష్టమైన సమయమని, ఇలాంటి సున్నితమైన విషయాల్లో పిటిషన్లు మిగతా 2లో



## పాక్ మరో ఎత్తుగడ.. ఐఎస్ఐ చీఫ్‌కు కీలక బాధ్యతలు

(షణ్ముఖ వెలుగు, ఢిల్లీ,మే 1)

పహల్గాం దాడి నేపథ్యంలో భారత్, పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తతలు భగ్గుమన్నాయి. ఉగ్రదాడికి ప్రతీకారంగా తమపై న్యూఢిల్లీ ఏ క్షణమైనా దాడులు చేపట్టొచ్చని పాక్ భయపడుతోంది. ఈ క్రమంలోనే తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. పాక్ నిఘా సంస్థ ఐఎస్ఐ చీఫ్ లెఫ్టినెంట్ జనరల్ మహమ్మద్ ఆసిమ్ మాలిక్‌కు కీలక బాధ్యతలు అప్పగించింది. ఆయనను జాతీయ భద్రతా సలహాదారుగా నియమిస్తున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు అధికారిక నోటిఫికేషన్ కూడా జారీ చేసినట్లు పలు ఆంగ్ల మీడియా కథనాలు వెల్లడించాయి. మాలిక్‌కు ఎన్ఎస్ఏ చీఫ్‌గా అదనపు బాధ్యతలు అప్పగించినట్లు తెలుస్తోంది. ఆయనను గతేడాది సెప్టెంబరులో ఐఎస్ఐ చీఫ్‌గా నియమించారు. నిఘా సంస్థ అధిపతి కంటే ముందు.. పాక్ ఆర్మీ జనరల్ హెడ్ క్వార్టర్స్‌లో అడ్జుటంట్ జనరల్‌గా కీలక బాధ్యతలు నిర్వర్తించారు. మిలిటరీ అడ్మినిస్ట్రేటివ్ వ్యవహారాలను పర్యవేక్షించారు. పాక్ సైన్యంలో మాలిక్ అడ్జుటంట్ జనరల్‌గా పనిచేస్తున్నప్పుడే మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ అరెస్టు.. ఆయన మద్దతుదారుల ఆందోళనలపై ఆర్మీ అణచివేత వంటి ఘటనలు చోటుచేసుకున్నాయి. గతంలో బలోచిస్థాన్, దక్షిణ వజీరిస్థాన్‌లో మిగతా 2లో



## ఇదీ ఓ గెలుపేనా? చంద్రబాబుపై జగన్ ఫైర్

టీడీపీ ప్రభుత్వంపై మాజీ సీఎం జగన్ తీవ్రస్థాయిలో ధ్వజం

రాష్ట్రంలో 'రాక్షస పాలన' సాగుతోందని వ్యాఖ్య

స్థానిక ఎన్నికల్లో బెదిరింపులు, ప్రలోభాలకు పాల్పడ్డారని ఆరోపణ

కుప్పం, పిఠాపురం, మార్కాపురం, గాండ్లపెంట ఘటనల ప్రస్తావన

కార్యకర్తలకు 'జగన్ 2.0'లో పెద్దపీట వేస్తానని భరోసా



(షణ్ముఖ వెలుగు, అమరావతి, మే 1)

రాష్ట్రంలో ప్రస్తుతం సాగుతున్నది రాక్షస పాలన అని, ప్రజా స్వామ్యా న్ని ఖూనీ చేస్తూ తెలుగుదేశం పార్టీ (టీడీపీ) ప్రభుత్వం అరాచకాలకు పాల్పడుతోందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గురువారం తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో పిఠాపురం, మార్కాపురం, కదిరి (గాండ్లపెంట), కుప్పం (రామకుప్పం) నియోజకవర్గాల నేతలతో జరిగిన సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో నెలకొన్న రాజకీయ పరిస్థితులు, పార్టీ బలోపేతంపై ఆయన చర్చించారు. మిగతా 2లో

## మొదటి పేజీ తరువాయి

## ఇది నరేంద్రమోదీ ప్రభుత్వం.. ఎవరినీ వదిలిపెట్టదు

(షణ్ముఖ వెలుగు, ఢిల్లీ,మే 1)

"పిరికితనంతో చాటుగా వచ్చి దాడి చేసి ఇది తమ గొప్ప విజయమని ఎవరైనా భావిస్తే ఒక విషయం గుర్తుంచుకోవాలి. ఇది నరేంద్ర మోదీ ప్రభుత్వం. ఎవరినీ విడిచిపెట్టదు" అని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా హెచ్చరించారు. ఉగ్రవాదంపై పోరాటంలో కేవలం 140 కోట్ల మంది భారతీయులే కాకుండా యావత్ ప్రపంచం భారత్‌కు అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. "ప్రపంచంలోని అన్ని దేశాలు సంఘటితంగా ఈ పోరాటంలో భారత ప్రజలతో నిలబడుతున్నాయి" అని ఆయన వ్యాఖ్యానించారు. ఉగ్రవాదాన్ని పూర్తిగా నిర్మూలించే వరకు తమ పోరాటం ఆగదని అమిత్ షా పునరుద్ఘాటించారు. "ఈ దుశ్చర్యలకు పాల్పడిన వారికి కచ్చితంగా తగిన శిక్ష లభిస్తుంది" అని ఆయన హెచ్చరించారు.

## రూ.90 వేల కోట్ల ప్రాజెక్టుల్ని సమీక్షించిన మోదీ

ప్రభుత్వ పథకాల సకాల అమలును పరిశీలించే బహుముఖ వేదిక. ప్రధానమంత్రి సమీక్షించిన కార్యక్రమాల్లో మూడు రోడ్డు ప్రాజెక్టులు, రెండు రైల్వే, రెండు రేవుల ప్రాజెక్టులు, ఒక షిప్పింగ్ జల రవాణా కార్యక్రమం ఉన్నాయి. బాలల సంరక్షణ, వారి ఆరోగ్య పరిరక్షణ, పరిశుభ్రత పెంపొందించేందుకు సంబంధించిన కార్యక్రమాలను పీఎం మాతృవందన యోజన కార్యక్రమంతో అనుసంధానించాలని ఆయన కోరారు. ఒక రింగు రోడ్డు అభివృద్ధి కార్యక్రమాన్ని సమీక్షిస్తూ రింగురోడ్ల అభివృద్ధిని విస్తృత పట్టణాభివృద్ధి ప్రయత్నాల్లో భాగం చేయాలని ఆయన కోరారు. రానున్న 25 నుంచి 30 ఏళ్ల అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని అభివృద్ధి కార్యకలాపాలను సమగ్రంగా రూపొందించుకోవాలని ఆయన అన్నారు. జలమార్గ్ వికాస్ ప్రాజెక్టును సమీక్షిస్తూ ఈ కార్యక్రమం కింద క్రూయిజ్ (పడవ ప్రయాణ) పర్యాటకానికి ఊతం అందించేలా ప్రయత్నాలు జరగాలన్నారు.

## అమరావతి రైతులను కోటీశ్వరులను చేస్తున్నాం



వారిని కోటీశ్వరులను చేస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం రాజధాని ప్రాంతంలో భూముల విలువ గణనీయంగా పెరిగిందని ఆయన అన్నారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధిలో భాగంగా ప్రతి నియోజకవర్గంలో ఒక ఎంఎస్ఎంఈ పార్కును ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో ఉన్నామని, మొత్తం 175 నియోజకవర్గాల్లో 175 ఎంఎస్ఎంఈ పార్కులను నెలకొల్పుతామని చంద్రబాబు ప్రకటించారు. అయితే, రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి కొందరు ఓర్వలేకపోతున్నారని ఆయన పరోక్షంగా వైసీపీని విమర్శించారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన పార్టీ శ్రేణులకు సూచించారు.

### పహల్గాంలో కొన్ని రోజుల

## ముందునుంచే పాగా.. నాలుగు చోట్ల రెక్కీలు..

ఇంకా దక్షిణ కశ్మీర్‌లోనే ఉన్నట్లు జాతీయ దర్యాప్తు సంస్థ వర్గాలు చెబుతున్నాయి. ఆ ప్రదేశంలో వారితోపాటు మరికొందరు ఉగ్రవాదులు కూడా ఉండొచ్చని పేర్కొన్నాయి. ఒకవేళ భద్రతా దళాలు వారిపై దాడి చేస్తే.. మిగిలిన ఉగ్రవాదులు కూడా వారికి రక్షణగా వచ్చే అవకాశం ఉన్నట్లు చెబుతున్నాయి. ఇక పహల్గాం దాడిలో పాల్గొన్నవారు.. ఆహారం, ఔషధాలు వంటి వాటిని తమ వెంటే పెద్ద మొత్తంలో తీసుకెళ్లడంతో ఎక్కువకాలం అడవిలో ఉండగలుగుతున్నారని చెప్పారు.

## పాక్ మరో ఎత్తుగడ.. ఐఎస్ఐ చీఫ్‌కు కీలక బాధ్యతలు

ఆర్మీ డివిజన్లకు నాయకత్వం వహించారు. ఎలాంటి సవాళ్లనైనా ఎదుర్కొని కఠినంగా ముందుకుసాగుతాడని మాలిక్‌కు పేరుంది. అలాంటి వ్యక్తికి ఇప్పుడు జాతీయ భద్రతా సలహాదారుగా పాక్ అదనపు బాధ్యతలు అప్పగించడం ప్రాధాన్యం సంతరించుకుంది. పహల్గాం దాడికి పాక్ సీమాంతర ఉగ్రవాదమే కారణమన్న భారత్.. దాయాదితో దౌత్య సంబంధాలకు సంబంధించి కీలక నిర్ణయాలు తీసుకుంది. ఈ క్రమంలోనే ఇటీవల త్రివిధ దళాలతో కీలక సమావేశం నిర్వహించిన ప్రధాని మోదీ.. 'సీమాంతర ఉగ్రవాదం, దాని సూత్రధారులపై చర్యలు ఎప్పుడు, ఎలా తీసుకోవాలన్న విషయంలో సైనిక దళాలకు పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నామని' అని స్పష్టం చేసినట్లు సమాచారం.

**వరుసగా ఏడో రోజు కవ్వింపులు..** మరోవైపు, ఉద్రిక్తతల వేళ సరిహద్దుల్లో అలజడి కొనసాగుతూనే ఉంది. వరుసగా ఏడో రోజు నియంత్రణ రేఖ వెంబడి పాక్ సైన్యం కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించింది. ఉరి, కుప్వారా, అఖ్నూర్ సెక్టార్‌లో భారత్ ఆర్మీపై కాల్పులు జరిపింది. దీన్ని భారత సైన్యం గట్టిగా తిప్పికొట్టింది. సరిహద్దుల్లో కొనసాగుతున్న కవ్వింపులపై పాకిస్థాన్‌ను భారత్ గట్టిగా హెచ్చరించినట్లు తెలుస్తోంది. భారత మిలిటరీ ఆపరేషన్స్ డైరెక్టర్ జనరల్, పాక్ సైనిక డైరెక్టర్ జనరల్ మంగళవారం హాట్‌లైన్‌లో మాట్లాడుకున్నారు.

## ఇదీ ఓ గెలుపేనా? చంద్రబాబుపై జగన్ ఫైర్

**స్థానిక ఎన్నికల్లో అక్రమాలే తార్కాణం**

ఇటీవల జరిగిన కొన్ని స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ వ్యవహరించిన తీరు అప్రజాస్వామికంగా ఉందని జగన్ ఆరోపించారు. మెజారిటీ స్థానాలు వైఎస్సార్సీపీ గెలుచుకున్నా, అధికార దుర్వినియోగం, బెదిరింపులు, డబ్బు ప్రలోభాలతో టీడీపీ పదవులను కైవసం చేసుకుందని విమర్శించారు. "సత్యసాయి జిల్లా గాండ్లపెంటలో ఏడు ఎంపీటీసీలకు ఆరు వైసీపీ గెలిస్తే, బెదిరించి ఎంపీపీ పదవి లాక్కున్నారు. మార్కాపురంలో 15కు 15 మనమే గెలిచినా, సూట్‌కేసు రాజకీయాలతో ప్రలోభపెట్టారు. పిఠాపురం మున్సిపాలిటీలో 30 మందికి 26 మంది మన కౌన్సిలర్లే అయినా, వారిని భయభ్రాంతులకు గురిచేశారు" అని జగన్ ఉదహరించారు.

ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గమైన కుప్పంలోనూ ఇదే దుస్థితి నెలకొందని ఆయన అన్నారు. "కుప్పం మున్సిపాలిటీలో 25 వార్డులకు 19 వైసీపీ గెలిస్తే, మా కౌన్సిలర్లను బెదిరించి, రూ. 50 లక్షలిచ్చి లాక్కుని ఛైర్మన్ పదవిని దక్కించుకున్నారు. రాజ్యాంగంపై ప్రమాణం చేసిన వారే ఇలా చేస్తే ఎలా? బెదిరింపులు, ప్రలోభాలతో గెలిచారు... ఇది గెలుపా?" అని ప్రశ్నించారు. పోలీసు వ్యవస్థను సైతం టీడీపీ తమ రాజకీయ ప్రయోజనాలకు వాడుకుంటోందని, ఇంతటి ప్రతికూలతలోనూ నిలిచిన కార్యకర్తల ధైర్యాన్ని అభినందిస్తున్నానని తెలిపారు. గతంలో కొన్ని కారణాల వల్ల కార్యకర్తలకు పూర్తిస్థాయిలో న్యాయం చేయలేకపోయామని అంగీకరించిన జగన్, రాబోయే 'జగన్ 2.0'లో కార్యకర్తలకు పెద్దపీట వేస్తామని భరోసా ఇచ్చారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, ఈ దుర్మార్గపు పాలనకు త్వరలోనే చరమగీతం పాడతారని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

## శ్రామికులందరికీ రూ. 3 లక్షల నుంచి రూ. 30 లక్షల వరకు ఉచిత ప్రమాద బీమా సౌకర్యం

రూ. 3 లక్షల నుంచి రూ. 30 లక్షల వరకు ఉచిత ప్రమాద బీమా సౌకర్యం కల్పించేందుకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాతో ఒప్పందం కుదుర్చుకున్నట్లు వెల్లడించారు. ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ఉపాధి హామీ పనుల వేళల్లో మార్పులు సూచించారు. పనులను ఉదయం 11 గంటలలోపే ముగించాలని, అవసరమైతే సాయంత్రం 4 గంటల తర్వాత తిరిగి ప్రారంభించాలని తెలిపారు. గ్రామాల్లో ఉపాధి శ్రామికుల కోసం ఏఎన్ఎంల సేవలు, ప్రాథమిక వైద్య సదుపాయాలు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. గ్రామీణాభివృద్ధికి పంచాయతీరాజ్ నిధులు కీలకమని పేర్కొంటూ, గత ఆర్థిక సంవత్సరంలో రూ. 10,669 కోట్లు ఖర్చు చేసినట్లు పవన్ వివరించారు. ఇందులో వేతనాలకే రూ. 6,190 కోట్లు కేటాయించామని, మిగిలిన నిధులతో 'పల్లె పండుగ'లో భాగంగా 21,564 గోకులాలు, 13,500 పశువుల తాగునీటి తొట్టెలు, ఎస్సీ, ఎస్టీ కాలనీలలో 36 వేల కిలోమీటర్ల మేర రహదారుల నిర్మాణం వంటి పనులు చేపట్టామని తెలిపారు. ఈ అభివృద్ధి పనులన్నీ శ్రామికుల శ్రమ వల్లే సాధ్యమయ్యాయని కొనియాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోని తమ ప్రభుత్వానికి ఉపాధి శ్రామికుల సంక్షేమమే ప్రధాన లక్ష్యమని, పనిచేసే వారికి అండగా నిలుస్తామని పవన్ కల్యాణ్ పునరుద్ఘాటించారు.

## పహల్గామ్ ఉగ్రదాడిపై పిల్.. సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

దాఖలు చేసేటప్పుడు మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించింది.

**భద్రతా బలగాల స్థైర్యం దెబ్బతీయొద్దు** ఈ పిటిషన్‌పై విచారణ సందర్భంగా ధర్మాసనం పిటిషనర్‌పై కొంత అసహనం వ్యక్తం చేసింది. "దేశం క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పుడు పౌరులందరూ ఉగ్రవాదానికి వ్యతిరేకంగా కలిసి రావాలి. ఇలాంటి వ్యాజ్యాలు వేసే ముందు వాటి సున్నితత్వాన్ని అర్థం చేసుకోవాలి. మీ చర్యల ద్వారా భద్రతా బలగాల స్థైర్యాన్ని దెబ్బతీయాలనుకుంటున్నారా? దేశం పట్ల మీకు కూడా బాధ్యత ఉందని గుర్తుంచుకోండి" అని ధర్మాసనం హితవు పలికింది. ఉగ్రవాద దాడుల వంటి అంశాలను న్యాయ సమీక్ష పరిధిలోకి తీసుకురావడానికి ప్రయత్నించవద్దని స్పష్టం చేసింది. "ఉగ్రవాద దాడుల ఘటనల విచారణ విషయంలో న్యాయమూర్తులు నిపుణులు కారు. దర్యాప్తు సంస్థలు వాటి పని అవి చేసుకుంటాయి" అని ధర్మాసనం పేర్కొంది. అయితే, తాను ఇతర రాష్ట్రాల్లోని కశ్మీరీ విద్యార్థుల భద్రత కోసమే ఈ వ్యాజ్యం దాఖలు చేశానని పిటిషనర్ కోర్టుకు వివరించే ప్రయత్నం చేశారు. దీనిపై స్పందించిన ధర్మాసనం, విద్యార్థుల భద్రతకు సంబంధించిన అంశమైతే సంబంధిత హైకోర్టులను ఆశ్రయించవచ్చని సూచించింది. సుప్రీంకోర్టు చేసిన సూచనలతో పిటిషనర్ తన వ్యాజ్యాన్ని ఉపసంహరించుకున్నారు.

## ఘనంగా మేడే వేడుకలు



(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, మే 1)

స్థానిక విద్యుత్ స్టేషన్ సమీపంలో గురువారం ఏపీ 1104 యూనియన్ విద్యుత్ కార్మిక సోదరులు, ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ కందుకూరి డివిజన్ ఆధ్వర్యంలో మేడే సందర్భంగా జండా ఆవిష్కరించారు అనంతరం పలువురు మాట్లాడుతూ ప్రజల శ్రమను రోజుల తరబడి దోచుకున్న సమయంలో మేమూ మనుషులమే, మా శక్తికి కూడా పరిమితులుంటాయి. ఈ చాకిరీ మేం చేయలేమని పని ముట్లు కింద పడేసి ఎనిమిది గంటల పని దినం కోసం పోరాడటం, చివరకు ప్రాణాలను సైతం తృణప్రాయంగా త్యజించడం కార్మిక వర్గ పోరాట పటిమకు నిదర్శనం. 24 గంటలలో ఎనిమిది గంటలు పని, ఎనిమిది గంటలు విశ్రాంతి, ఇంకా ఎనిమిది గంటలు రిక్రీయేషన్ అన్నవి ఈ పోరాటం ద్వారా సాధించుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కే సిహెచ్ నాగయ్య, డి మనోహర్ కార్యదర్శి, కార్యవర్గ సభ్యులు వి మనీష్ బాబు, ఏ రమణారెడ్డి, వై ఏకోనారాయణ, పి వెంకటేశ్వర్లు, డివి కిషోర్, జి సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రయివేట్ పాఠశాలల్లో ఉచిత సీట్లకు దరఖాస్తు చేసుకోవాలి

(షణ్ముఖ వెలుగు, కంభం, మే 1)



విద్యాహక్కు చట్టం ప్రకారం 2025-26 విద్యా సంవత్సరానికి ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల్లో ఉచితంగా 1వ తరగతి ప్రవేశాలకు తల్లిదండ్రులు దరఖాస్తులు చేసుకోవాలని కంభం ఎంఈవోలు బి.మాల్యాద్రి, టి.శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. విద్యా హక్కు చట్టం ప్రకారం 25% సీట్లను పేదలకు ఉచితంగా అవకాశం కల్పించిందని, ఈనెల 2 నుంచి 19వ తేదీ వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. అనాథపిల్లలు,దివ్యాంగులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ,ఓసీల్లో అల్పాదాయ వర్గాలవారు అర్హులని తెలిపారు. ఒకటో తరగతిలో ప్రవేశం కొరకు, 2019 జూన్ 2 నుంచి 2020 మే 31 మధ్యలో జన్మించిన పిల్లలు అర్హులన్నారు. ప్రైవేటు పాఠశాలల్లో ఆయా పాఠశాలలకు 3 కిలో మీటర్ల లోపు దూరంలో ఉన్నవారు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఈ అవకాశాన్ని పేద కుటుంబాలకు చెందిన వారు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఏవైనా సందేహాలుంటే స్థానిక ఎంఈఓ కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమంలో దాదా

(షణ్ముఖ వెలుగు, కంభం, మే 1)



గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి ఆదేశానుసారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా కంభం పంచాయతీ పరిధిలో జామియా మసీద్ సెంటర్ చిన్న మసీద్ సెంటర్ పరిసర ప్రాంతాల్లో ఇంటింటికి తిరిగి ఒంగోలు పార్లమెంట్ ముస్లిం మైనార్టీ సెల్ కార్యనిర్వాక కార్యదర్శి అతార్ షేక్ హుస్సేన్ (దాదా) పింఛన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పఠాన్ నాగూర్ వలి ఖాన్, నాయబ్, సచివాలయ సిబ్బంది శోభారాణి, తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక వ్యతిరేక విధానాలు ప్రతిఘటించాలి

### కార్మికవర్గానికి సిపిఎం పిలుపు
### సుందరయ్య భవన్‌లో మేడే జెండా ఆవిష్కరణ
### పోరాడి సాధించుకున్న 8 గంటల పని విధానాన్ని కాపాడుకోవాలి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 1)

కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని సిపిఎం సీనియర్ నాయకులు వై సిద్దయ్య పిలుపునిచ్చారు. ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే సందర్భంగా గురువారం సుందరయ్య భవన్ ఆవరణలో సిపిఎం పతాకాన్ని పార్టీ సీనియర్ నాయకులు వై సిద్దయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ విధానాల వలన ప్రైవేటీకరణ, కాంట్రాక్టీకరణ, అతి తక్కువ వేతనాలతో పని చెయ్యడం, పని భద్రత లేకపోవడం లాంటి అనేక సమస్యలతో కార్మిక వర్గం నేటికీ ఇబ్బందులు పడుతున్నదన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులకు రక్షణ లేకుండా చేసి దోపిడీని తీవ్రతరం చేయడానికి బ్రిటిష్ వారి కాలంలో పోరాడి సాధించిన 29 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్‌లు తెచ్చింది అన్నారు బలమైన కార్మిక ప్రతిఘటన వలన ఐదు సంవత్సరాలుగా అమలు కాకుండా ఆపగలిగామన్నారు. మోడీ ప్రభుత్వం లేబర్ కోడ్స్ పేరుతో కార్మిక చట్టాలకు పాతరేయాలని చూస్తోందని, ఈ లేబర్ కోడ్స్ అమల్లోకి వస్తే రాబోయే కాలంలో సంఘం పెట్టుకునే హక్కుతో సహ అనేక హక్కులు కోల్పోతామన్నారు. ఇప్పటికే బహుళజాతి సంస్థలు, స్పెషల్ ఎకనామిక్ జోన్‌లలో సంఘాలు పెట్టకుండా యజమానులు అనైతిక చర్యలకు పాల్పడుతున్నారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా కార్మిక వర్గం పోరాటాల్లోకి కలిసి రావాలని ఐకమత్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. అనంతరం దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత,పేదల ఆశాజ్యోతి, అమర జీవి కామ్రేడ్.పుచ్చలపల్లి సుందరయ్య 112వ జయంతి సందర్భంగా ఒంగోలు సుందరయ్య భవన్ లో ఆయన చిత్రపటానికి సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్ కె మాబు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కంకణాల ఆంజనేయులు, చీకటి శ్రీనివాసరావు, కమిటి సభ్యులు బీ రఘురామ్, కంకణాల రమాదేవి, పి కల్పన, సిపిఎం సీనియర్ నాయకులు గంధం నరసయ్య, జి శేషయ్య, జి శ్రీనివాసులు, ఎంఎల్‌వి ప్రసాద్‌రావు, ఆఫీస్ కార్యదర్శి షేక్ అమీర్, కె గురుస్వామి, జి రవికుమార్, తిరుపతయ్య, లక్ష్మీనారాయణ, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఒకటో తేదీ పింఛన్‌ల పంపిణీ సీఎం చంద్రబాబు నిబద్ధతకు నిదర్శనం

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, మే 1)

ఒకటో తేదీన పింఛన్‌ల పంపిణీ సిఎం చంద్రబాబునాయుడు నిబద్ధతకు నిదర్శనమని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. గురువారం మార్కాపురం పట్టణంలోని వివిధ కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. మొదటిగా మార్కాపురం పట్టణంలోని 31, 32 వ వార్డుల్లో రాజ్యలక్ష్మి కాలనీలో సామాజిక భద్రత పెన్షన్లను ఇంటింటికి వెళ్లి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇచ్చినట్లే సామాజిక భద్రత పెన్షన్లు ఒకటో తేదీ మధ్యాహ్నం లోపే పంపిణీ చేస్తున్నామని ,అది ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు,





ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ , యువ నాయకులు నారా లోకేష్ బాబు నిబద్ధతకు నిదర్శనమని అన్నారు. అనంతరం ఆది గురు శ్రీ శంకరాచార్యుల వారి జయంతి సందర్భంగా మార్కాపురం పట్టణంలోని మార్కండేయ స్వామి ఆవరణలో ఉన్న శ్రీ జగద్గురు శంకరాచార్య వారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా మార్కాపురం పట్టణంలోని పవర్ ఆఫీస్ లో విద్యుత్ ఉద్యోగులు నిర్వహించిన మేడే ఉత్సవాలలో పాల్గొన్నారు. అనంతరం కంభం బస్టాండ్ వద్ద డ్రైనేజీ పూడిక తీత పనులను ప్రారంభించారు. అనంతరం మార్కాపురం పట్టణంలోని కంభం రోడ్ లో గల శ్రీనివాస్ థియేటర్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన మృదుల మోహన్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌ను కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఆయా కార్యక్రమాల్లో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, మార్కెట్ యార్డ్ చైర్మన్ మాలపాటి వెంకట్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు షేక్ మౌలాలి, సర్పంచ్ మట్టం వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ చంద్రగుంట నాగేశ్వరరావు, కార్యకర్తలు పాల్గొన్నారు.





షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు — తెలుగు దినపత్రిక
ప్రకాశం




# పరిశ్రమల ఏర్పాటు ఆలోచనతో రండి



మౌలిక సదుపాయాలు ప్రభుత్వమే కల్పిస్తుంది
ఇంటికో పారిశ్రామిక వేత్తను తయారు చేయాలన్నదే ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యం
175 నియోజకవర్గాల్లో 175 ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు
ఇచ్చిన మాట ప్రకారం 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం
భవన నిర్మాణ కార్మికులకు చేతినిండా పని కల్పిస్తాం
గత పాలకుల నిర్వాకంతో కార్మిక కుటుంబాలు రోడ్డున పడ్డాయి
మొదటిసారి కేంద్రం కుల గణన చేపడుతోంది
సీఎం చంద్రబాబు నాయుడు
ఆత్మకూరు నియోజకవర్గం నెల్లూరుపాలెంలో
పేదల సేవలో పాల్గొన్న సీఎం
మే డే సందర్భంగా భవన నిర్మాణ కార్మికులతో ముఖాముఖి
నారంపేటతో పాటు మరో 10 ఎంఎస్ఎంఈ
పార్కులు వర్చువల్ గా ప్రారంభం
త్వరలో దగదర్తి విమానాశ్రయం
పనులు చేపడతామని సీఎం వెల్లడి

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మే 1)

ఇంటికో పారిశ్రామిక వేత్తను తయారుచేయడమే ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యమని అందులో భాగంగానే 175 నియోజకవర్గాల్లో 175 ఎంఎస్ ఎంఈ పార్కులు ఏర్పాటు చేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. 20 లక్షల ఉద్యోగాల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. గత పాలకుల నిర్వాకంతో భవన నిర్మాన కార్మికులు ఉపాధి కోల్పోయి రోడ్డున పడ్డారని, వారిని ఆదుకునే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని సీఎం తెలిపారు. మే డే సందర్భంగా నెల్లూరు జిల్లా నారంపేటతో పాటు మరో 10 చోట్ల ఎంఎస్ఎంఈ పార్కులు ముఖ్యమంత్రి ప్రారంభించారు. అంతకుముందు ఆత్మకూరు మండలం నెల్లూరుపాలెం గ్రామం ఎస్టీ కాలనీలో చలంచర్ల సుస్మితకు వితంతు పింఛన్‌ను సీఎం స్వయంగా అందించారు. టీటీసీ చదివిన సుస్మితకు డీఎస్సీలో ఉద్యోగం కొరకు ఉచితంగా శిక్షణ ఇప్పిస్తామని సీఎం భరోసా ఇచ్చారు. సుస్మిత ఐదేళ్ల కుమార్తె చైత్రికను గురుకుల పాఠశాలలో చేర్పించి చదువు చెప్పిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం పేదల సేవలో కార్యక్రమంలో ప్రజలను ఉద్దేశించి ముఖ్యమంత్రి మాట్లాడారు.

**ఇంటికో ఎంట్రపెన్యూర్‌ని తయారు చేస్తాం**

నారంపేటలో ఒక మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. 175 నియోజకవర్గాల్లో 175 ఎంఎస్ ఎంఈ పార్కులు ఏర్పాటు చేయబోతున్నాం. ఎవరైనా సరే నేరుగా వచ్చి ఫ్యాక్టరీ పెడితే చాలు. మిగిలిన కరెంటు, షెడ్ల ఏర్పాటు, ఇతర మౌలిక సదుపాయాలన్నీ ఇక్కడ మేమే కల్పిస్తాం. ఆనాడు తెలుగువారికి ఒక మహా నగరం ఉండాలి, సంపద రావాలని హైదరాబాద్ ను అభివృద్ధి చేశాం. ఇపుడు అమరావతిని నిర్మిస్తున్నాం. ఎంఎస్ ఎంఈ పార్కుల ఏర్పాటుకు రైతాంగం సహకారం ఎంతో ముఖ్యం. మొత్తం 40 నియోజకవర్గాల్లో మొదటి దశలో ఎంఎస్ఎంఈ పార్కులు అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. నియోజకవర్గానికో ఎంఎస్ఎంఈ పార్కుతో మొత్తం రూ.2,000 కోట్లకు పైగా పెట్టుబడులు కార్యరూపం దాల్చనున్నాయి. 2027-28 ఆర్థిక సంవత్సరానికి 15,000 ఎంఎస్ఎంఈ యూనిట్లు నెలకొల్పేలా చూడటం ద్వారా 2 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాము.





**రైతులూ పారిశ్రామికవేత్తలు కావొచ్చు**

20 లక్షల మందికి ఉపాధి కల్పిస్తామన్న మాటకు కట్టుబడి ఉన్నాం. ప్రభుత్వంపై నమ్మకంతో రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తున్నాయి. దీనివల్ల (తరువాయి 4లో...)

# పదో తరగతి ఫలితాల పై అసంతృప్తి

మెరుగైనా సౌకర్యాలు, వసతి కల్పన ఏర్పాటు చేశాం
ఒక్కొక్క విద్యార్థిపై సంవత్సరానికి ప్రభుత్వం రూ.90 వేలు ఖర్చుపెడుతుంది
ప్రైవేటు విద్యాసంస్థలకు దీటుగా సౌకర్యాలు కల్పిస్తున్నాం
అయినా ఇటువంటి ఫలితాలు దురదృష్టకరం
మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి
రూ.1.49 కోట్లతో నూతనంగా నిర్మించనున్న
అదనపు తరగతి గదులకు భూమి పూజ



(షణ్ముఖ వెలుగు, పొదిలి, మే 1)

పొదిలి కస్తురిభా ఉన్నత పాఠశాలలో పదో తరగతి ఫలితాలపై మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. గురువారం పొదిలి పట్టణంలోని జువ్వలేరు రోడ్డులో గల కెజిబివి పాఠశాల ఆవరణలో అదనపు తరగతుల భవన నిర్మాణానికి భూమి పూజ నిర్వహించేందుకు ముఖ్య అతిథిగా మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి హాజరయ్యారు. తొలుత శిలాఫలకాన్ని ఆవిష్కరించి అనంతరం భూమి పూజ నిర్వహించారు. తదుపరి ఇటీవల విడుదలైన పదో తరగతి విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పై ఎంపిఈఓ శ్రీనివాసరెడ్డి, పాఠశాల ప్రిన్స్‌పాల్ అనురాధను వివరాలు అడిగారు. వారు చెప్పిన సమాధానంకు ఎమ్మెల్యే కందుల తీవ్ర అసంతృప్తి, అసహనం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు కావాల్సిన అన్ని సదుపాయాలు కల్పిస్తుందన్నారు. ప్రతి ఏటా ఒక్కో విద్యార్థి పై రూ.90 వేలు ఖఋు పెడుతుందని తెలిపారు. ప్రయివేటు విద్యాసంస్థలకు ధీటుగా సౌకర్యాలు కల్పించడం జరిగిందన్నారు. అయినా ఇటువంటి ఫలితాలు రావడం దురదృష్టకరమన్నారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల్లో 39 శాతం మంది విద్యార్థులు ఏవిధంగా ఫెయిల్ అయ్యారని ఆయన వారి పై మండిపడ్డారు. పాఠశాల నిర్వహకుల పై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తనని తెలిపారు. ప్రభుత్వం విద్యార్థులకు మెరుగైన వసతి సౌకర్యాలు, అర్హతగల ఉపాధ్యాయులు, ఇతరత్రా వసతులు కల్పిస్తున్నా ఉత్తీర్ణత శాతం పెరగకపోవడం పై అసహనం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఉపాధ్యాయులు విద్యార్థుల ఉత్తీర్ణతశాతం పెరిగే విధంగా చేయాలని ఆయన కొరారు. అనంతరం విద్యార్థులతో ముచ్చటిస్తు ప్రభుత్వం వారికి కల్పిస్తున్న సౌకర్యాలు వివరించి (తరువాయి 5లో...)

## ప్రభుత్వ పథకాల పై ప్రతి ఒక్కరూ

# అవగాహన కల్గి ఉండాలి

వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ
స్పెషల్ చీఫ్ సెక్రటరి, జోనల్ ఇన్‌ఛార్జి ఎం టి కృష్ణబాబు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 1)

ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను తెలుసుకుని వాటి ప్రయోజనాలను పొందడంపై అవగాహన కలిగి ఉండాలని వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ మరియు జోనల్ ఇంచార్జి అధికారి ఎం టి కష్ణబాబు చెప్పారు. గురువారం జిల్లాకు వచ్చిన ఆయన నాగులుప్పలపాడు మండలం కొత్తకోట గ్రామంలో ఎన్టీఆర్ భరోస సామాజిక భద్రతా పెన్షన్ ల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, స్థానిక ఎమ్మెల్యే బి ఎన్ విజయ్ కుమార్ లతో కలిసి పాల్గొన్నారు. లబ్ధిదారులకు ఆయన స్వయంగా నగదు అందజేసి వారి కుటుంబ స్థితి గతులను, గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి, పొందుతున్న సంక్షేమ పథకాల ప్రయోజనాల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్థానిక ప్రాథమిక పాఠశాలలో డ్వాక్రా మహిళలతో ఏర్పాటు చేసిన సమావేశంలో కృష్ణ బాబు పాల్గొన్నారు. (తరువాయి 4లో...)

# జిల్లా అభివృద్ధికి అన్ని శాఖలు మరింత దృష్టి పెట్టాలి

రాష్ట్ర వైద్య,ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరి,జోనల్ ఇన్‌ఛార్జి ఎం టి కృష్ణబాబు




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 1)

ప్రజల ఆకాంక్షలు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి ఆశయాలకు అనుగుణంగా జిల్లాను అభివృద్ధి చేయడం పై అన్ని శాఖలు మరింత దృష్టి పెట్టాలని వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ, జోనల్ ఇంచార్జి అధికారి ఎం టి కష్ణబాబు పిలుపునిచ్చారు. గురువారం ప్రకాశం భవనంలో అన్ని శాఖల ఉన్న తాధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు జిల్లాలో అమలవుతున్న తీరు, వాటి పురోగతిపై ఈ సందర్భంగా ఆయన సమీక్షించారు. ఆయా శాఖల వారీగా సాధించిన పురోగతిని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల కృష్ణ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. సామాజిక పెన్షన్‌లు, వికలాంగ పెన్షన్ ల వెరిఫికేషన్, దీపం 2, సోలార్ విద్యుత్, రక్షిత మంచినీటి సరఫరా - వేసవిలో ఎదురయ్యే సవాళ్లు, పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలు, పి-4 అమలు, మీ కోసం అర్జీలు - రీ ఓపెన్ కేసుల, ఆడిట్ రీ సర్వే - పైలెట్, ఫేజ్ 2 పురోగతి, హౌసింగ్, ఉపాధి హామీ పథకాల పై ఈ సమావేశంలో ప్రధానంగా ఆయన చర్చించారు. వేసవిలో తాగునీటికి ఇబ్బంది లేకుండా సరఫరా చేయడంతో పాటు నీటి నాణ్యత కూడా ముఖ్యమని చెప్పారు. ఉన్నత విద్యాభ్యాసం చేసి ఆర్థికంగా స్థిరపడిన వారి వివరాలను పాఠశాలల ప్రధానోపాధ్యాయుల నుంచి తీసుకుంటే "మార్గదర్శ"కులుగా గుర్తించి "బంగారు కుటుంబా"లకు అండగా ఉండేలా చూడవచ్చని సూచించారు. ఉపాధిహామీ పథకం క్రింద చేపట్టిన పల్లె పండుగ పనుల పెండింగ్ బిల్లులను ప్రభుత్వం నుంచి విడుదల అయ్యేలా చూస్తానని ఈ సందర్భంగా ఆయన చెప్పారు. జిల్లా జిడిపి 15 శాతం ఉండేలా లక్ష్యాన్ని నిర్దేశించుకున్నట్లు ముఖ్యమంత్రి అధ్యక్షతన జరిగిన కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ చెప్పినందున ఆ దిశగా అన్ని శాఖలు దృష్టి సారించాలని (తరువాయి 4లో...)

# పరిశ్రమల ఏర్పాటు ఆలోచనతో రండి



















యువతకు ఉద్యోగాలు వస్తాయి. ఎమ్మెల్యేలు వారి నియోజకవర్గాల్లో యువతకు ఉద్యోగాలు కల్పించే బాధ్యత తీసుకోవాలి. రైతులూ పారిశ్రామికవేత్తలుగా తయారుకావాలి. రైతులు కూడా ఎంఎస్ ఎంఈ పార్కులు పెట్టవచ్చు. అందుకు అవసరమైన అనుమతులు ఇస్తాం. పదెకరాల్లో నానో పార్కు, వందెకరాల్లో ఎంఎస్ఎంఈ , వంద ఎకరాలకు పైగా ఉంటే మేజర్ పార్కులు ఏర్పాటు చేసుకోవచ్చు. అలాగే ఆడబిడ్డలు కూడా ఇండస్ట్రీలు పెట్టి ఆర్థికంగా బలోపేతం కావాలి.

### కార్మికులకు ఉపాధి కల్పించి ఆదుకుంటాం

మన దేశంలో 85 శాతం అసంఘటిత కార్మికులే ఉన్నారు. అందులో 65 శాతం వ్యవసాయంపైనే ఆధారపడుతున్నారు. కేంద్రం నరేగా ద్వారా పేదలకు 100 రోజులు పనిచేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. భవన నిర్మాణ కార్మికుల కష్టాలు నేను స్వయంగా చూశాను. మండుటెండలో ఇనుప రాడ్లతో వారు పనిచేస్తారు. వారిని ఆదుకునే బాధ్యత ప్రభుత్వానిదే. కార్మికుల్లో 56 శాతం మహిళలే ఉన్నారు. స్వర్గీయ ఎన్టీఆర్ తెలుగుదేశం జెండాలో కార్మికుల కోసం చక్రం పెట్టారు. ఇలా చేసిన ఏకైన రాజకీయ పార్టీ టీడీపీనే.

### గత పాలకుల నిర్లక్ష్యంతో కార్మికులు రోడ్డున పడ్డారు

గత పాలకుల నిర్లక్ష్యం వల్ల భవన నిర్మాణ కార్మికులు ఉపాధి కోల్పోయి రోడ్డున పడ్డారు. ఇసుకను ఇతర రాష్ట్రాలకు బ్లాక్ లో తరలించారు. ఇసుక ద్వారా ప్రభుత్వానికి వచ్చే వేల కోట్ల ఆదాయాన్ని వదులుకుని మరీ ఇసుకను ఉచితంగా అందిస్తున్నాము. భవన నిర్మాణ కార్మికులకు చేతినిండా పని ఉండాలి. భవనాలు కడితే వారికి ఉపాధి లభిస్తుంది. సంపద పెరుగుతుంది. భవిష్యత్ లో ఆదాయం వస్తుంది. ఎన్డీఏ ప్రభుత్వం వచ్చాక భవన నిర్మాణాలు, లే అవుట్ల అనుమతులు సులభతరం చేశాం. నిర్మాణ రంగాన్ని ప్రోత్సహిస్తున్నాం. నాలా చట్టాన్ని రద్దు చేశాం. 500 చదరపు మీటర్ల కంటే ఎక్కువ విస్తీర్ణంలో భవన నిర్మాణాలు చేస్తే సెల్లార్లకు అనుమతిచ్చాం. లే అవుట్ల రహదారుల కోసం 12 మీటర్ల నుంచి 9 మీటర్లకు తగ్గించాం. కార్మికులకు వైద్య సేవలు అందించేందుకు గుంటూరు, శ్రీ సిటీలో 100 పడకలు, కర్నూలులో 30 పడకల ఆస్పత్రులు కడుతున్నాము.

### పింఛన్ తో పేదల జీవితాల్లో వెలుగులు

మన దేశంలో ఒక్క పెన్షన్ల కిందే ప్రతి నెలా 64 లక్షల మందికి ఏడాదికి రూ. 33 వేల కోట్లు వెచ్చిస్తోంది ఏపీ ప్రభుత్వమే. ప్రతి రెండున్నర కుటుంబాల్లో ఒకరికి పింఛను ఇస్తున్నాం. కొందరి ఆదాయం కంటే పింఛనే ఎక్కువగా ఉంటోంది. గత ప్రభుత్వంలో ముక్కుతూ మూలుగుతూ పింఛన్లు ఇచ్చారు. రూ. 200 పింఛన్లను రూ. 2 వేలు చేసింది నేనే. ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ మేరకు రూ. 3,000 పింఛను రూ 4,000 వేలు చేశాను. డయాలసిస్ రోగులకు రూ. 10 వేలు ఇస్తున్నాం. మంచానికే పరిమితమ్కెన వారికి రూ. 15 వేలు పింఛను ఇస్తూ మానవత్వాన్ని నిరూపించుకున్నాం. జూన్ 1 నాటికి వెరిఫికేషన్ పూర్తి చేసి వితంతు పింఛన్లు అందిస్తాం.

### ప్రపంచం మెచ్చే రాజధానిగా అమరావతి

అమరావతి నిర్మాణంతో యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయి. అమరావతిలో 29 వేల మంది రైతులు 34 వేల ఎకరాలు భూమి ఇచ్చారు. రాజధాని మనకు అవసరం, అందులో మేము భాగస్వాములు అవుతామని రైతులు అన్నారు. మేమిచ్చిన భూమి అభివృద్ధి చేసి అందులో కొంత తిరిగి ఇవ్వాలని రైతులు అన్నారు. ఒక్క పైసా ఖర్చు లేకుండా అమరావతి నిర్మాణం చేస్తూ ప్రజలను కోటీశ్వరులను చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ఘనత తెలుగుదేశానిదే . అమరావతిలో కాలేజీలు, కేంద్ర ప్రభుత్వ సంస్థలు వచ్చాయి. నేను ఏ ప్రాజెక్టు చేపట్టినా ఏ రైతుకు అన్యాయం జరగనివ్వలేదు. అభివృద్ధి సహించలేని వారి విమర్శలు నేను పట్టించుకోను. పోర్టు, ఎయిర్ పోర్టు , ఇండస్ట్రీ రావడం వల్ల ఆ ప్రాంతం అభివృద్ధి అవుతుంది. ఉద్యోగాలు వస్తాయి.

### ఇన్నోవేషన్ హబ్ గా అమరావతి

త్వరలో అమరావతిలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటు చేయబోతున్నాం. ఆనాడు నేను ఐటీకి ప్రాధాన్యత ఇచ్చాను. మంచి ఉద్యోగాలు వచ్చాయి. ఇప్పుడు ఏఐ ని ప్రోత్సహిస్తున్నాను. భవిష్యత్ ఏఐదే . దాన్ని ఉపయోగించుకుంటే జీవితాలు బాగుపడతాయి. ఉత్తరాంధ్రకు విశాఖ కేంద్రంగా గోదావరి జిల్లాలకు రాజమండ్రి కేంద్రంగా, గుంటూరు, కృష్ణా జిల్లాలకు విజయవాడ కేంద్రంగా, ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు జిల్లాలకు తిరుపతి కేంద్రంగా, అనంతపురం, కడప, కర్నూలు జిల్లాలకు అనంతపురం కేంద్రంగా రీజనల్ హబ్స్ పెడుతున్నాం. ప్రపంచవ్యాప్తంగా మన తెలుగువారే ఉన్నత స్థితి లో ఉన్నారు. ఉద్యోగం చేయడం కాదు...ఉద్యోగం ఇచ్చే పరిస్థితికి రావాలి.

### నెల్లూరు జిల్లా అభివృద్ధి బాధ్యత నాది

నెల్లూరు జిల్లాలో తరతరాలుగా పేదరికంలోనే యానాదులు మగ్గుతున్నారు. వారిని ఆదుకుంటాం. సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటాం. రామాయపట్నంలో రూ. 95 వేల కోట్ల వ్యయంతో బీపీసీఎల్ రిఫైనరీ వస్తోంది. కావలి పక్కన దగదర్తి ఎయిర్ పోర్టు త్వరలో ప్రారంభిస్తాం. శ్రీ సిటీ ఇక్కడే ఉంది. రూ. 5 వేల కోట్ల వ్యయంతో ఎల్ జీ వస్తోంది. 10 వేల ఉద్యోగాలు కల్పిస్తారు. సీమను గ్రీన్ ఎనర్జీ హబ్ గా తయారుచేస్తాం. శ్రీశైలం నుంచి నీటిని ముందుగా సీమకు ఇచ్చింది ఎన్టీఆరే. సోమశిల , కందలేరుకు శ్రీకారం చుట్టింది ఎన్టీఆరే. ఆత్మకూరులో ఇంజినీరింగ్ కాలేజీ ఏర్పాటు చేస్తాం.

### సూపర్ సిక్స్ తో పేదల జీవితాల్లో వెలుగులు

రాష్ట్రంలోని అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తాం. ఇల్లు, మంచినీటి కుళాయి , మరుగుదొడ్లు, కరెంటు , దీపం కింద గ్యాస్ కనెక్షన్లు ఇవ్వాలన్నదే నా లక్ష్యం. పేదలందరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నాం. ఇప్పటికే 200కు పైగా అన్నాక్యాంటీన్లు ఏర్పాటుచేశాం. దీపం 2 పథకం కింద 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. మత్స్యకారులకు రూ. 20 వేలు వేశాం. 16,347 టీచరు పోస్టులు భర్తీ చేయబోతున్నాం. రైతులకు అన్నదాత సుఖీభవ కింద ఏడాదిలో మూడు విడతల్లో రూ. 20 వేలు పెట్టుబడి సాయం అందిస్తాం. జూన్ నాటికి తల్లికి వందనం కింద ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే అందరికీ రూ. 15 వేలు అందిస్తాం. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా 270 సేవలు అందిస్తున్నాం. వాటిని 1000కి పెంచుతాం.

### బంగారు కుటుంబానికి ఎంపికైన జ్ఞానమ్మ మాట్లాడుతూ.....

నాకు నలుగురు పిల్లలు ఉన్నారు. నా భర్త కూలీ పనులకు వెళ్లి మమ్మల్ని పోషిస్తున్నారు. కూలీకెళ్లని రోజున యాచించి పూట గడుపుకుంటాము. ఉండటానికి ఇల్లు లేదు. ఎవర్నైనా అప్పు అడిగితే మీకు ఏముందని తిరిగి అప్పు ఎలా చెల్లిస్తారని ప్రశ్నిస్తున్నారు. నా పిల్లల్ని చదివించుకోవాలని నా కోరిక. నేను, నా భర్త చదువుకోలేదు. మాకు ఇల్లు కట్టించండి.

సీఎం: జ్ఞానమ్మ నలుగురు బిడ్డలను ఆస్తిగా భావించాలి. ఆ నలుగురిని చదివిస్తే భవిష్యత్తులో బాగా రానిస్తారు. జ్ఞానమ్మ కుటుంబానికి ప్రభుత్వం తరపున స్థలం కేటాయించి ఇల్లు నిర్మించి ఇస్తాం. మౌలిక వసతులైన నీరు, విద్యుత్, గ్యాస్, మరుగుదొడ్డి ఏర్పాటు చేస్తాం. నలుగురి పిల్లలకు కలిపి మొత్తం రూ.4 లక్షలు బ్యాంకులో డిపాజిట్ చేస్తాం.

### మార్గదర్శి నాగేశ్వరరావు మాట్లాడుతూ...

నా చిన్నతనంలో మా నాన్న చనిపోతే మా అమ్మ కూరగాయలు అమ్మి నన్ను చదివించారు. పేదింటి కష్టాలు ఎలా ఉంటాయో నేను ప్రత్యక్షంగా చూశాను. 2020 విజన్ ద్వారా చాలా మంది జీవితాలు మారాయి. మద్రిపాడులో సాహెూ ఫౌండేషన్ ద్వారా 190 మంది తల్లి, తండ్రి లేని పిల్లలను దత్తత తీసుకుని చదివిస్తున్నాం. జ్ఞానమ్మ నలుగురు పిల్లలను చదివించే బాధ్యత నేను తీసుకుంటాను.

# ప్రభుత్వ పథకాల పై ప్రతి ఒక్కరూ అవగాహన కల్గి ఉండాలి

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాల ప్రయోజనాలు పొందడంపై ప్రజలు అవగాహన కలిగి వుండాలన్నారు. ఆరోగ్యము, విద్య, స్వయం సాధికారతకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు. క్యాన్సర్, బిపి, షుగర్ తదితర రోగాలను గుర్తించేందుకు ఎన్సిడి సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పెన్షన్ పొందుతున్న వారు ఆ డబ్బులను వైద్య ఖర్చులకు కాకుండా జీవన అవసరాలకు ఉపయోగించు కోవాలన్నది ప్రభుత్వ ఉద్దేశమని, అందుకే వైద్యం ఉచితంగా అందేలా ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేస్తున్నట్లు చెప్పారు. క్యాన్సర్ స్క్రీనింగ్ సేవలను, సంచార వైద్య వాహన (104), అంగన్ వాడి సేవలను ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఏఎన్ఎం, ఆశా, సిహెచ్సి సిబ్బంది ద్వారా అందుతున్న సేవలపై ఈ సందర్భంగా ఆయన ఆరాతీస్తారు. జిల్లాలో పశుపోషణ, ఆక్వా కల్చర్, గనులు, తదితర రంగాలలో అభివృద్ధికి అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, అందులో ఎదురవుతున్న సమస్యలను గుర్తించి, ప్రభుత్వ సహకారంతో ఎలా అభివృద్ధి పరచాలనే విషయం మీద కార్యాచరణ రూపొందించి తద్వారా ఆర్థికంగా ప్రజలు ఎదిగేలా చూడడం



జరుగుతుందన్నారు. కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ జిల్లాలో బంగారు బాల్యం, పోషణ్ పక్వాడా, పి-4 కార్యక్రమం, లక్ పతి దీది పథకాలు అమలు చేస్తున్న తీరును వివరించారు.

ఎమ్మెల్యే బి ఎన్ విజయ్‌కుమార్ మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ మేరకు గ్రామానికి మెయిన్ తారు రోడ్డు వేయించానని, స్థానికులు కోరుకున్నట్లుగా తాగునీటి సరఫరాకు అవసరమైన ఫిల్టర్ బెడ్స్ ఏర్పాట్ల పై దృష్టి సారిస్తామని, కొత్తకోట వాగుపై బ్రిడ్జి నిర్మాణము, గ్రామానికి బస్సు సౌకర్యము, స్థానిక చెరువులో తామరాకు పూడికతీత పనులు చేపడతామని చెప్పారు. అనంతరం గుల్లాపల్లి గ్రోత్ సెంటర్‌ను, తదుపరి గుండ్లకమ్మ రిజర్వాయర్ ను పరిశీలించి స్థానిక మత్స్యకారులతో సమావేశమయ్యారు. స్థానికేతరులు ఇక్కడ చేపలు పట్టకుండా చూడాలని, తాము చేపలు విక్రయించుకునేందుకు ఒక షెడ్డులాంటి నిర్మాణం కావాలని మత్స్యకారులు కోరగా ఆ దిశగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు కృష్ణబాబు చెప్పారు. చివరిగా మద్దిపాడు పిహెచ్‌సిని ఆయన తనిఖీ చేశారు. ఆసుపత్రిలో ఓపి రిజిస్ట్రేషన్, ల్యాబ్, ఫార్మసీ, తదితర విభాగాలను పరిశీలించారు. ఆసుపత్రిలోని సౌకర్యాలు, రోగులకు అందిస్తున్న సేవలపై కృష్ణబాబు అరా తీసారు. ఆయా కార్యక్రమాలలో వారి వెంట ఒంగోలు ఆర్డీఓ లక్ష్మి ప్రసన్న, డిఆర్‌డిఏ పీడీ నారాయణ, జడ్పీ సిఈఓ చిరంజీవి, డిఎం అండ్ హెచ్ఓ వెంకటేశ్వర్లు, డిసిహెచ్ఎస్ శ్రీనివాస నాయక్, జిల్లా మత్స్యశాఖ అధికారి శ్రీనివాసరావు, బాల శంకరరావు, ఇతర అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.













## జిల్లా అభివృద్ధికి అన్ని శాఖలు మరింత దృష్టి పెట్టాలి




కృష్ణబాబు దిశా నిర్దేశం చేసారు. అభివృద్ధి, ర్యాంకుల విషయంలో జిల్లాలు పోటీ పడాలన్నది ముఖ్యమంత్రి ఆలోచన అని, ప్రకాశం జిల్లాను మెరుగైన స్థానంలో నిలపాల్సిన భాద్యత అన్ని శాఖలపైనా ఉందన్నారు. ఆ దిశగా బలం, బలహీనతలను గుర్తెరిగి లక్ష్యానికి అనుగుణంగా చర్యలు తీసుకోవాలని అయన సూచించారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రకాశం జిల్లా ఆర్థికాభివృద్ధి సాధించేందుకు కృషి చేయాలని చెప్పారు. ఈ సమావేశంలో డిఆర్ఓ బి చిన ఓబులేసు, మార్కాపురం సబ్ కలెక్టర్ సహదిత్ వెంకట త్రివినాగ్, సిపిఓ వెంకటేశ్వర్లు, అన్ని శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## డి మార్ట్ ఆటో స్టాండ్ వద్ద కార్మిక జెండా ఆవిష్కరణ

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 1)

కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా ఒంగోలులోని డి మార్ట్ ఆటో స్టాండ్ దగ్గర కార్మిక జెండా ఆవిష్కరణ జరిగింది . దీనికి ముఖ్య అతిధులుగా ఎ ఐ టి యు జిల్లా కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు, జిల్లా సాయహ కార్యదర్శి, శ్రీరామ శ్రీనివాస రావు మరియు జిల్లా కార్యదర్శి షేక్ సర్దార్ డా బి ఆర్ అంబేద్కర్ ఆటో వర్కర్ యూనియన్ ప్రెసిడెంట్ మనోహర్, సెక్రటరీ ఎద్దు రమేష్, వైస్ ప్రెసిడెంట్ గోపి, ట్రెజరీ ఇసాక్, ఆటోస్టాండ్ సభ్యులు పాల్గొన్నారు.



# ప్రపంచ కార్మికులారా ఏకం కండి
# మంచి పుస్తకం షాపు దగ్గర ఘనంగా మేడే



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 1)

ప్రపంచ కార్మిక దీక్షా దినం మేడే సందర్భంగా గురువారం ఒంగోలులోని మంచి పుస్తకం షాపు దగ్గర ఘనంగా మేడే కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ఎర్రజెండాను సీనియర్ కమ్యూనిస్టు నాయకులు లింగ వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. ప్రపంచ కార్మిక దీక్ష దినం మేడే వర్థిల్లాలని, ప్రపంచ కార్మికులారా ఏకంకండని సామ్రాజ్యవాదం నశించాలని, వామపక్ష శక్తుల ప్రజాస్వామిక శక్తుల ఐక్యత వర్ధిల్లాలని నినాదాలు ఇచ్చారు. మేడే అమరవీరులకు ప్రజా సంఘాల నాయకులు పూలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఓపిడిఆర్ రాష్ట్ర అధ్యక్షుడు చావలి సుధాకర రావు మాట్లాడుతూ ఆనాడు కార్మిక వర్గం మెరుగైన జీవితం కోసం ఎనిమిది గంటల పని దినం కోసం పోరాడి రక్త తర్పణ గావించి ఈ ఎర్రజెండాను సృష్టించి అనేక హక్కులను సాధించుకున్నారనన్నారు. నేడు పాలకవర్గాలు ప్రజాస్వామిక హక్కులపై దాడులు చేస్తున్నారని, కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న హక్కులను కోల్పోతున్నారని అన్నారు. ప్రజాస్వామిక శక్తులు వామపక్ష శక్తులు ఐక్యంగా మేడే స్ఫూర్తితో ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు మాట్లాడుతూ శ్రామిక వర్గం తమ హక్కుల కోసం పోరాడిన రోజు మేడే అని, నేడు రైతాంగం కార్మిక వర్గం తమ హక్కులను కోల్పోతున్నారని, తమ హక్కుల సాధన కోసం ఐక్యంగా ముందుకు సాగటమే మేడే అమరవీరులకు నివాళి అని ఆయన అన్నారు. సోషల్ డెమొక్రటిక్ ఫోరం కన్వీనర్ కత్తి కళ్యాణ్ మాట్లాడుతూ నేడు ప్రపంచ వ్యాప్తంగా మేడే కార్యక్రమాలు జరుగుతున్నాయని అన్నారు. కార్మిక వర్గం తమ రక్తం చిందించి ఈ ఎర్రజెండా సృష్టించి ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాల్లో తమ విముక్తుని సాధించాయని అన్నారు. నేడు వామపక్ష శక్తుల అనైక్యత మూలంగా సామ్రాజ్యవాద శక్తులు పెట్రేగిపోతున్నాయని అన్నారు. అన్ని వర్గాల ప్రజలు మే డే స్ఫూర్తితో ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ రెడ్ స్టార్ జిల్లా కార్యదర్శి భీమవరపు సుబ్బారావు, బీసీ సంఘాల సమన్వయ సమితి జిల్లా కన్వీనర్ గుంటూరు మస్తాన్రావు, బహుజన నాయకులు మిరియం అంజిబాబు, బహుజన రచయిత పిన్నికి శ్రీనివాస్, ప్రముఖ రచయిత మొగిలి దేవప్రసాద్, గ్రంథాలయ ఉద్యమ నాయకులు మంచి కంటి వెంకటేశ్వర రెడ్డి, రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ పి పేరయ్య, మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు డాక్టర్ నాగేశ్వరరావు, సుబ్బారావు, కార్మిక నాయకులు ఆచారి, తదితరులు పాల్గొన్నారు.

# కంభం పట్టణంలో ఘనంగా మేడే సంబరాలు

## పలుచోట్ల జండా ఆవిష్కరణ
## కార్యక్రమంలో పాల్గొన్న ఇతర కార్మిక సంఘాలు










(షణ్ముఖ వెలుగు, కంభం, మే 1)

పట్టణంలో భవననిర్మాణ, సీఐటీయూ సంఘాల ఆధ్వర్యంలో మేడే సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భవననిర్మాణ కార్మిక సంఘం నాయకులు రోశయ్య కందులాపురం సెంటర్ లోని సీఐటీయూ జండాను ఆవిష్కరించారు. అనంతరం భవననిర్మాణ కార్మికసంఘం కంభం మండల అధ్యక్షులు రోశయ్య, ప్రధాన కార్యదర్శి ఖాజావలి మాట్లాడుతూ ఈరోజు దేశవ్యాప్తంగా కార్మిక దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందని ప్రభుత్వాలు మారినా కార్మికుల బ్రతుకులు మాత్రం మారడం లేదని ఎన్నికల వేళ హామీలు ఇస్తారు తరువాత మొండిచేయి చూపిస్తున్నారని ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం స్పందించి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. సీఐటీయూ నాయకులు తిరుపతిరావు, అన్వర్ మాట్లాడుతూ 140 సంవత్సరాలతర్వాత దీనికి భిన్నంగా ఇన్ఫోసిస్ చైర్మన్ నారాయణ మూర్తి వారానికి 72 గంటలు పనిచేయాలని చెబుతుండగా ఎల్ అండ్ టీ చైర్మన్ మరో అడుగు ముందుకువేసి వారానికి 90 గంటలు పనిచేయాలని, ఆదివారం ఇంట్లో భార్యతో ఎంతసేపు కబుర్లు ఆడతారని వెటకారం చేస్తున్నారని అన్నారు. లేబర్ కోడ్ అమల్లోకి రాకుండానే పిఎఫ్, ఈఎస్ఐ, బోనస్, జీతం లాంటివి చెల్లించకపోయినా యజమానులకు శిక్షలు లేవు తనిఖీలు లేవని భద్రతా ప్రమాణాలు పాటించక కార్మికుల ప్రాణాలు పోయినా కనీసం కేసులు లేవని గతంలో యూనియన్ ఫిర్యాదులతో ఎంతోకొంత అధికారుల తనిఖీలు ఉండేవని స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పేరుతో పెట్టుబడిదారులకు మన పాలకులు భజన చేస్తున్నారని, పర్మినెంట్ కార్మికులు లేకుండా ఫిక్సిడ్ టర్మ్ విధానం వస్తుందని స్వాతంత్రానంతరం కార్మిక వర్గంపై ఇంత తీవ్రంగా దాడి ఎన్నడూ జరగలేదని అందుకే తెగించి కార్మిక వర్గం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలను అడ్డుకోవడానికి ఈ మేడే రోజున మనమంతా ప్రతిన బూనాలని అన్నారు.కేవలం కార్మికులకుమాత్రమే కాకుండా రైతులకు కూడా తీవ్ర అన్యాయం జరిగిందని ఏ సంఘానికి చెందిన కార్మికులు కూడా కడుపునిండా కూడు తినే పరిస్థితి లేదని అన్నారు. అనంతరం పలక రిక్షా కార్మిక నాయకులు గుర్రప్ప పలక రిక్షా యూనియన్ జండా ఆవిష్కరించారు. అనంతరం కందులాపురం సెంటర్ నుండి ర్యాలీగా బయలు దేరి ఆర్టీసి బస్టాండ్ దగ్గర సీఐటీయూ జండాను ఆవిష్కరించి ర్యాలీగా బయలుదేరి మేడే నినాదాలతో ఆటపాటలతో కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు, భవననిర్మాణ కార్మికులు, పలక రిక్షా కార్మికులు, ఆటో యూనియన్ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

# పదో తరగతి ఫలితాల పై అసంతృప్తి

కష్టపడి చదవాలని వారికి విజ్ఞప్తి చేశారు. తదుపరి పాఠశాల ఆవరణలో మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఎం శ్రీనివాసరెడ్డి, ఎంపిడిఓ శోభన్‌బాబు, నగర పంచాయతీ కమిషనర్ కె ఎల్ నారాయణరెడ్డి, కస్తూరిభా పాఠశాల ప్రిన్స్‌పాల్ అనురాధ, మెడికల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ స్వర్ణ గీత, పొదిలి ఏఎంసి ఛైర్మన్ డాక్టర్ సయ్యద్ ఇమాంసా, కాంట్రాక్టర్, తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి ఆవులూరి యలమంద, మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు మీగడ ఓబుల్‌రెడ్డి, ముల్లా ఖుద్దూస్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, టిఎన్‌ఎస్‌ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్ (పండు), మాజీ జడ్పీటిసి సభ్యులు కాటూరి వెంకట నారాయణబాబు, మాజీ సర్పంచ్ కాటూరి నారాయణ ప్రతాప్, శివాలయం ప్రతిపాదిత ఛైర్మన్ ఒగ్గు వెంకటరామయ్య, మాదాలవారిపాలెం సొసైటీ ప్రెసిడెంట్ యర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, ముస్లిం మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు షేక్ రసూల్ మహమ్మద్, టిఎన్‌ఎస్‌ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ గౌస్ భాష, రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి ఎస్ ఎం భాష, మండల తెలుగు యువత అధ్యక్షులు పోపూరి నరేష్‌బాబు, మండల ప్రధాన కార్యదర్శి కాటూరి శ్రీను, నగర పంచాయతీ ఎస్సీసెల్ అధ్యక్షులు జ్యోతి మల్లిఖార్జున, ముని శ్రీనివాసులు, సానికొమ్ము వెంకటేశ్వరరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ షేక్ జిలాని, తానికొండ వెంకట్రావు, మహిళా నేతలు సోమిశెట్టి శ్రీదేవి, కిరణ్మయి, షేక్ షహనాజ్, ఇతర టిడిపి కార్యకర్తలు, పాఠశాల ఉపాధ్యాయినిలు, తదితరులు పాల్గొన్నారు.















## ఘనంగా కార్మిక దినోత్సవ వేడుకలు



(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, మే 1)

యర్రగొండపాలెంలో సీపీఐ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో గురువారం మే డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక సీపీఐ కార్యాలయం ముందు ఏఐటీయూసీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ మాజీ నాయకులు జపి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని అన్నారు. అనేకమంది అమరవీరుల ప్రాణాల బలిదానం పనిగంటలు సాధించుకున్న దినం మే డే అని అన్నారు. అంత కష్టపడి సాధించుకున్న కార్మిక హక్కులను నేడు బిజెపి హరిస్తుందని అన్నారు. పెట్టుబడిదారుల లాభాల కోసం కార్మికులతో 16 నుంచి 18 గంటల పాటు శ్రమ చేయిస్తూ కార్మికుని శ్రమను నిలువుదోపిడీ చేస్తూ పని దగ్గర కనీస సౌకర్యాలు కూడా లేకుండా పని చేయించుకునే వారని దానికి వ్యతిరేకంగా జరిగిన పోరాట ఫలితంగా మే డే అని అన్నారు. ప్రపంచ కార్మికుల ఐక్యత కోసం ప్రతి ఒక్కరు ఐక్యతతో ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. కార్మిక, కర్షక, వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు టీసీహెచ్ చెన్నయ్య, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కెవి కృష్ణ గౌడ్, ఏఐటీయూసీ నాయకులు ఆవుల యోగయ్య, ఎస్కే పీరా, అన్వర్ భాష, తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో వేసవి శిక్షణ తరగతులు





(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, మే 1)

ఉలవపాడు శాఖా గ్రంథాలయంలో వేసవి శిక్షణా తరగతుల్లో భాగంగా గురువారం పిల్లలకు ముందుగా పుస్తక పఠనం చేయించారు. అనంతరం వారిలో దాగివున్న సృజనాత్మక శక్తి వెలికితీసే క్రమంలో చిత్ర లేఖనం పోటీలు నిర్వహించారు.ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు వారం చివరలో బహుమతులు అందజేసారు. గురువారం క్యాంపులో పాల్గొన్న పిల్లలందరికీ కూల్ డ్రింక్స్ అందజేశారు. 32 మంది విద్యార్థులు హాజరయ్యారని గ్రంథపాలకుడు డి కోటేశ్వరరావు తెలియజేశారు.

## మేడే స్ఫూర్తితో
## ఎల్ఐసీ సంస్థ పరిరక్షణకు ఉద్యమించాలి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 1)

ఎల్ఐసీ ఏజెంట్లు, ఎల్ఐసీ సిబ్బంది, ఎల్ఐసీ ఆఫీసర్స్ ఐక్యతను చాటుతూ ఒంగోలు బ్రాంచిలో మేడే వేడుకలు ఘనంగా జరిగాయి. ఎల్ఐసీ సంస్థకు నష్టం తెచ్చే విధంగా కేంద్ర ప్రభుత్వం, ఐఆర్‌డీఏ అవలంబిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా రాబోయే కాలంలో ఎల్ఐసీ లోని అన్ని విభాగాలు ఐక్యంగా ఉద్యమించి ఎల్ఐసీ సంస్థను రక్షించుకోవాల్సిన అవసరం ఉందని నాయకులు పిలుపునిచ్చారు. అందులో భాగంగా ఈ నెల 20న జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని కోరారు. ఏఐఐఈఏ జెండాను బ్రాంచి అధ్యక్షులు కామ్రేడ్ కేశవరావు, ఎల్ఐసీఏవోఐ జెండాను బ్రాంచి గౌరవాధ్యక్షులు కామ్రేడ్ కె.బాలచంద్రం ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో బ్రాంచి ఎస్‌బీఐ సయ్యద్ రహమాన్, ఐసీఈయు బ్రాంచి కార్యదర్శి కామ్రేడ్ పారా శ్రీనివాసరావు , ఆఫీసర్స్ తరపున కామ్రేడ్ మురళి, ఎల్ఐసీఏవోఐ బ్రాంచి అధ్యక్షులు కామ్రేడ్ యం.తిరుపతి నాయుడు సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐసీయుఐ నాయకులు విద్యాధర్, కోటేశ్వరరావు, ఎల్ఐసీ ఏవోఐ నాయకులు యన్ వెంకట్రావు, సిహెచ్ రాంబాబు, బి వెంకట్రావు, పి ఆంజనేయులు, జి లక్ష్మణ్, ఎ సరోజనరావు, బి మురళి, ఎ రామాంజనేయులు, సబ్ స్టాఫ్ శివ, శ్రీను, కాంతారావు, పవన్, శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.

## మండవ మురళీకృష్ణకు శుభాకాంక్షలు తెలిపిన ఉబ్బా అశోక్ బాబు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 1)

ఆంధ్రప్రదేశ్ కమ్మవారి సేవా సమాఖ్య ట్రస్ట్ చైర్మన్‌గా ఎన్నికైన మండవ మురళీకృష్ణకి షణ్ముఖ వెలుగు దినపత్రిక యాజమాన్యం తరపున గురువారం శుభాకాంక్షలు తెలిపారు. షణ్ముఖ వెలుగు దినపత్రిక స్టాఫ్ ఫోటోగ్రాఫర్ ఉబ్బా అశోక్ బాబు పేదలకు సేవా చేసే కార్యక్రమాల్లో మండవ మురళీకృష్ణ ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

## ఉచిత కుట్టు మిషిన్, కంప్యూటర్ శిక్షణ, ఉపాధి పోస్టర్లు ఆవిష్కరణ



(షణ్ముఖ వెలుగు, కనిగిరి, మే 1)

యువత ప్రభుత్వం అందించే పథకాలను సద్వినియోగం చేసుకుని ఉపాధి అవకాశాలను పొందాలని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పేర్కొన్నారు. గురువారం కనిగిరి పట్టణంలోని స్థానిక అమరావతి గ్రౌండ్స్ టీడీపీ కార్యాలయంలో సీడప్ స్కిల్ కాలేజీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కుట్టు మిషన్,కంప్యూటర్ శిక్షణ ఉపాధికి సంబంధించిన పోస్టర్లను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువత తమ కాళ్లపై తము నిలబడేలా ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన అన్నారు. అదేవిధంగా పూర్తి వివరాలు కొరకు 9063678906,9063678907 ఈ నంబర్లను సంప్రదించాలని సీడప్ స్కిల్ కాలేజీ వారు కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి మువ్వా రంగ సాయి యాదవ్, సాని కొమ్ము వెంకటేశ్వర్‌రెడ్డి, మువ్వా రంగ, కూడలి రోశయ్య, పెన్నా గురవయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజ్యసభ సభ్యులు వైవీ సుబ్బారెడ్డి, పల్లెర్ల నరసింహారెడ్డి పుట్టినరోజు వేడుకలు



(షణ్ముఖ వెలుగు, మద్రిపూడి, మే 1)

మండలంలోని తంగెళ్ళలో ఎంపీపీ వాకా వెంకటరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు కార్యక్రమంలో పీడీసీసీ మాజీ చైర్మన్ మాదాసి వెంకయ్య, వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ ఇనుకొల్లు సుబ్బారెడ్డి, బోధ రమణారెడ్డి, మాచేపల్లి నాగయ్య, మాకి నేనీ వెంకట్రావు, కూనంనేని తిరుపతి స్వామి మాకినేని రమణయ్య,చె న్నప నాయుడు, గంగిరెడ్డి రమణారెడ్డి, పులిచర్ల రామిరెడ్డి, కదిరి భాస్కరరావు, ఇనుకొల్లు మాదిరెడ్డి, యాళ్ల హనుమంతరావు, షేక్ మస్తాన్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు పాఠశాలలో ప్రవేశానికి 25 శాతం ఉచిత సీట్లు కేటాయింపు

(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, మే 1)

మండలంలోని రెండు ప్రైవేటు పాఠశాలలో ఒకటో తరగతికి 25% సీట్లు ఉచిత ప్రవేశాలకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈనెల రెండవ తేదీ నుండి 19వ తేదీ వరకు దరఖాస్తులు ఆన్లైన్లో సమర్పించవలసి ఉంటుందని మండల విద్యాశాఖ అధికారి రవిచంద్ర గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అనాథ పిల్లలు, హెచ్ఐవి బాధితులు, దివ్యాంగులు, షెడ్యూలు కులాలు, షెడ్యూలు తెగలు, బీసీ, మైనార్టీ , ఓసీలలో అల్పాదాయ వర్గాలవారు దరఖాస్తు చేసుకోవచ్చని, దరఖాస్తు సమర్పించడానికి తల్లిదండ్రుల ఆధార్ కార్డు ,ఓటర్ కార్డు ,రేషన్ కార్డు, కార్ డ్రైవింగ్ లైసెన్స్ తదితర కార్డు సమర్పించాల్సి ఉంటుందని ఆయన తెలిపారు.

## మాట నిలుపుకున్న ఎమ్మెల్యే అశోక్ రెడ్డి

### వృద్ధుడి ఇంటికి వెళ్లి పింఛన్ అందజేసిన తోట శ్రీనివాసరావు



(షణ్ముఖ వెలుగు, కంభం, మే 1)

ఫిబ్రవరి 12వ తేది న జరిగిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో రాచపూటి క్రిష్ణ (చిలక క్రిష్ణ) తనకు ఎటువంటి ఆధారం లేదు. దయచేసి వృద్ధాప్య పింఛన్ మంజూరు చేయవలసిందిగా ఎమ్మెల్యే అశోక్‌రెడ్డిని కోరగా, ప్రభుత్వం నుంచి పింఛన్ వచ్చే వరకు, తానే పింఛన్ నగదు 4000 అందజేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ఆదేశాల మేరకు కంభం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, తోట వెంకట శ్రీనివాసరావు, సయ్యద్. నూరుల్లా ఖాద్రి మరియు మండల నాయకులు గురువారం వృద్ధుడి ఇంటి వద్దకు వెళ్లి మూడవ నెల పింఛన్ 4000 రూపాయలు అందజేసారు. అనంతరం చిలక క్రిష్ణ నెల నెల తనకు అశోకన్న చేస్తున్న సహాయానికి ఎంతో హర్షం వ్యక్తం చేసి ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.

## వైసీపీ బాపట్ల పార్లమెంటు నియోజకవర్గ పరిశీలకునిగా ఎమ్మెల్సీ తూమాటి



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, మే 1)

వైసీపీ బాపట్ల పార్లమెంటు నియోజకవర్గ పరిశీలకులగా ఉమ్మడి ప్రకాశం జిల్లా ఎమ్మెల్సీ తూమాటి మాధవరావుని మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్‌రెడ్డి నియమించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తూమాటి మాధవ రావు గురువారం జగన్మోహన్‌రెడ్డిని తాడేపల్లిలో ఆయన నివాసంలో కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

# మేడే విప్లవ పోరాట స్ఫూర్తితో నాలుగు లేబర్ కోడ్ల రద్దు కై పోరాడుదాం









(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 1)

కార్మికులు ఎంతో కాలంగా పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దు చేసి, నాలుగు లేబర్ కోడ్లు గా మార్చి కార్మిక వర్గ హక్కులపై దాడి చేస్తున్న కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా కార్మికుల పెద్ద ఎత్తున ఉద్యమాలు చేయాలని, సిపిఐ (ఎంఎల్ )న్యూ డెమోక్రసీ రాష్ట్ర అధికార ప్రతినిధి కామ్రేడ్ చిట్టిపాటి వెంకటేశ్వర్లు కార్మికులకూ పిలుపు నిచ్చారు. అంతర్జాతీయ కార్మిక వర్గ పోరాట దినం మేడే సందర్భంగా భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్టియు), సిపిఐ (ఎం.ఎల్) న్యూ డెమోక్రసీ పార్టీల ఆధ్వర్యంలో ఒంగోలు నగరంలోని మద్రిచెట్టు కాలనీ, ప్రగతి కాలనీ, రామ్ నగర్ ఒకటో లైను, ఒంగోలులోని మాదాల నారాయణస్వామి భవనం నందు జండా ఆవిష్కరణ చేసారు. అనంతరం ఒంగోలు కలెక్టర్ కార్యాలయం వద్ద అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య ఆధ్వర్యంలో జరిగిన అంతర్జాతీయ కార్మిక దీక్ష దినాన్ని ఆవశ్యకతను వివరిస్తూ జరిగిన దృశ్య మాలిక కళా ప్రదర్శనను ఉద్దేశించి అయన మాట్లాడారు.

కామ్రేడ్ చిట్టిపాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 1886 అమెరికా లోని చికాగో నగరం కేంద్రంగా పెట్టుబడిదారీ వర్గం మీద పని గంటల తగ్గింపు కై శ్రామిక వర్గం తిరుగుబాటు జెండా ఎగరవేసిందని, ఆ పోరాటంలో 7గురు కార్మికులు మరణించారని, ఏడుగురికి ఉరిశిక్ష విధించిన నాటి నుంచి నేటి వరకు మేడే ఎర్ర జెండా ప్రపంచవ్యాప్తంగా ఎగురుతుందన్నారు. ఆస్ఫూర్తితో ప్రపంచ కార్మిక వర్గం, భారత కార్మికులు, హక్కులు, సౌకర్యాలు, వేతనాల కోసం పోరాటాలు చేసిందన్నారు. అనేక ఫలితాలను పొందింది అన్నారు. కానీ నేడు బిజెపి, ఆర్ఎస్ఎస్ మోడీ సర్కార్ల ఫాసిస్ట్ పాలన కార్మిక వర్గానికి, రైతాంగానికి, ఇతర పీడిత వర్గాలకు శాపంగా మారిందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల నుంచి, దేశ సహజ వనరులను కారు చౌకగా స్వదేశీ,విదేశీ కార్పొరేట్ సంస్థలకు అప్పచెబుతుందన్నారు . దీనికి వ్యతిరేకంగా భారత ప్రజలు పోరాటాలకి సిద్ధంగా ఉండాలన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్, స్కీమ్ రంగాల కార్మికులను వెంటనే రెగ్యులర్ చేయాలన్నారు. కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలన్నారు. అసంఘటిత రంగ కార్మికులందరికీ ఉద్యోగ భద్రత, చట్టబద్ధత హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. డిమాండ్ల సాధన కోసం కార్మికులు మేడే విప్లవ పోరాట స్ఫూర్తితో పోరాడి హక్కులు సాధించుకోవాలని పిలుపునిచ్చారు. అదే విధంగా కార్మికుల సమస్యల పరిష్కారం కోసం మే 20వ తేదీన జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కూడా కోరారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర కార్యదర్శి బి పద్మ, అరుణోదయ రాష్ట్ర అధ్యక్షులు జాలన్న, చక్కరిక్ష వర్కర్ సీనియర్ నాయకుడు నారాయణ, ఆటో మోటార్ వర్కర్స్ యూనియన్ నాయకులు మోజేష్, పివైఎల్ జిల్లా అధ్యక్షులు రామ్మోహన్, పిడిఎస్‌యూ నాయకులు రాజశేఖర్, శ్యాం, కార్మిక నాయకులు తిరుమలరావు, నారాయణ, సీతారావమ్మ, అమ్మాజీ, పద్మ, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

# మేడే స్ఫూర్తితో దేశాన్ని రక్షించుకుందాం

### సిపిఐ జిల్లా కార్యదర్శి యం యల్ నారాయణ

### ఒంగోలులో భారీ ప్రదర్శన




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 1)

మేడే పర్వదినం సందర్భంగా సిపిఐ జిల్లా సమితి కార్యాలయం వద్ద సిపిఐ సీనియర్ నాయకులు ప్రముఖ న్యాయవాది ముదివర్తి రాఘవరావు ఎర్రజెండాను ఆవిష్కరించారు. ముఖ్య అతిధిగా పాల్గొన్న సిపిఐ జిల్లా కార్యదర్శి యం.యల్. నారాయణ మాట్లాడుతు దేశంనేడు సంక్లిష్ట పరిస్థితిలోఉన్నదని కార్మిక వర్గం మేడే స్ఫూర్తితో దేశాన్ని కాపాడుకోవాలని అన్నారు.కాశ్మీర్ పహల్గాం లో పాకిస్తాన్ ఉగ్రవాదులు పర్యాటకులను 28మందిని అత్యంత పాశవికంగా కాల్చిచపారు ఈ దాడి దేశంలో ని రక్షణ రంగం,నిఘా వర్గాల వైఫల్యం కారణంగానే జరిగిందని కేంద్ర హోమ్ శాఖ మంత్రి ప్రకటించడంఅంటే ఇంతకంటే వైఫల్యం మరొకటి లేదని అయన అన్నారు.అందుకే దేశంలోని కార్మిక వర్గం, దేశ ప్రజలు ఈ దేశాన్ని రక్షించుకోవలసిన పరిస్థితులు నేడు ఏర్పడ్డాయని అన్నారు. అనంతరం నగరం లోని డి మార్ట్ సెంటర్, రిమ్స్ హాస్పిటల్, నెల్లూరు బస్టాండ్, బి యస్ యన్ యల్ కార్యాలయం, అద్దంకి బస్టాండ్ ముఠా కార్మిక సంఘం కార్యాలయం, ఆర్ టి సి బస్టాడ్, ఎలక్ట్రికల్ ముఠా, బేవరేజస్ గూడౌన్ లవద్ద జెండాలు ఎగురావేశారు.అంతరం నగరం లో కార్మికులు భారీ ప్రదర్శన నిర్వహించారు. ముఠా కార్మిక సంఘం ఆధ్వర్యంలో జరిగిన మేడే కార్యక్రమం లో ఏ ఐ టి యు సి రాష్ట్ర అధ్యక్షులు ఆర్. రవీంద్ర నాద్ ముఖ్య అతిధిగా హాజరు అయినారు. ఈ కార్యక్రమం లో ఏ ఐ టి యు సి జిల్లా ప్రధాన కార్యదర్శి కె. వెంకటేశ్వర్లు, సిపిఐ ఒంగోలు నగర సహాయ కార్యదర్శి శ్రీరామ శ్రీనివాస్,యు. ప్రకాశరావు, యస్‌డి సర్దార్, కారుమూడి నాగేశ్వరరావు, ఐ రామయ్య, నూనే మోహన్‌రావు, బి యస్ యన్ యల్ నాయకులు కె అంజయ్య, బ్యాంక్స్ యూనియన్ నాయకులు పి కె రాజేశ్వరరావు, సుబ్బారావు, రాజీవు, యస్‌టియు నాయకులు ఆదినారాయణ, ముఠా కార్మిక సంఘం నాయకులు సుభాన్ నాయుడు, వెంకటేశ్వర్లు, సుబ్బారావు, వెంకట్రావు, పోలేరయ్య తదితరులు పాల్గొన్నారు. అనంతరం ముఠా కార్మిక సంఘం ఆధ్వర్యంలో కార్మికులకు భోజనాలు ఏర్పాటు చేశారు.

# ఘనంగా మే డే వేడుకలు పలు చోట్ల కార్మిక జెండాలు ఆవిష్కరణ

### కార్మిక హక్కులను కాలరాస్తున్న మోడీ ప్రభుత్వం

### హక్కుల పరిరక్షణ కోసం ఐక్యంగా ఉద్యమించాలి

### కార్మిక లోకానికి ఏఐటియుసి నేత అందే పిలుపు




(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, మే 1)

అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పట్టణంలో గురువారం మే 'డే' వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఏఐటియుసి రాష్ట్ర నాయకులు అందే నాసరయ్య, జిల్లా కార్యదర్శి ఎస్ కె కాశిం ల ఆధ్వర్యంలో పట్టణంలోని పలు ప్రాంతాల్లో కార్మిక జెండా లను ఆవిష్కరించడం జరిగింది. స్థానిక పూల సుబ్బయ్య కాలనీ, పాత బస్టాండ్, ఆర్టీసీ బస్టాండ్, ఎల్ఐసి ఆఫీస్ ఏరియా, బిఎస్ఎన్ఎల్ ఆఫీస్ ఏరియా, పాత కూరగాయల మార్కెట్ సెంటర్, ఆర్టిసి డిపో, మున్సిపల్ శానిటేషన్ వర్కర్స్,మార్బుల్ టైల్స్ అండ్ వర్కర్స్ తదితర ఏరియాలలో కార్మిక జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అందే మాట్లాడుతూ విశ్వవ్యాప్తంగా కార్మికులు తమ హక్కుల కోసం జరిపిన పోరాటంలో భాగంగా చికాగో నగరంలో రక్తాన్ని చిందించి రోజుకు 8 గంటల పనిదినాన్ని సాధించుకున్న సందర్భంగా మే 'డే' ను పండుగగా చేసుకోవడం ఆనవాయితీగా వస్తుందని ఆయన గుర్తు చేశారు. కార్మికులు ఎంతో కష్టపడి సాధించుకున్న హక్కులను కాలరాసే విధంగా నేడు బిజెపి పాలకవర్గం కుట్ర పన్నుతుందని విమర్శించారు. అందులో భాగంగానే కార్మిక చట్టాల్లో అనేక మార్పులు తీసుకొస్తూ కార్మికులకు తీవ్ర నష్టాన్ని తెచ్చే విధంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. నేడు తిరిగి కార్మిక హక్కుల పరిరక్షణ కోసం పెద్ద ఎత్తున ఉద్యమించాల్సిన అవసరం ఎంతైనా ఉందని గుర్తు చేశారు. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక, రైతు,ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని విమర్శించారు. మోడీ ప్రభుత్వం దేశ సంపదను కార్పోరేట్ కంపెనీలకు ధారాదత్తం చేస్తూ, మరోవైపు పేదలపై విపరీతమైన పన్నుల భారాన్ని మోపుతుందని విమర్శించారు. మరోవైపు లాభాలతో నడుస్తున్న ఎల్ఐసి, ఎయిర్ ఇండియా, హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్, ఉక్కు పరిశ్రమ, పోర్టులు, అలాగే 16 లక్షల మంది కార్మికులు కలిగి దేశ ప్రజలకు విశిష్టమైన సేవలు అందిస్తున్న రైల్వే తదితర ప్రభుత్వ రంగ సంస్థలను నష్టాల బూచి చూపుతూ ఆదాని, అంబానీ లకు కారు చౌకగా అప్పజెప్పేందుకు తహతహలాడుతుందని నాసరయ్య విమర్శించారు. జిల్లా ఏఐటీయూసీ సెక్రెటరీ ఎస్ కె .కాసిం మాట్లాడుతూ గతంలో ఎన్నడు లేని విధంగా మోడీ హయాంలో కార్మిక రంగం తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. తమ హక్కులను కాపాడుకునేందుకు పెద్ద ఎత్తున రాజీలేని పోరాటాలను చేపట్టాలని కార్మిక లోకానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ సిపిఐ కార్యదర్శి చిత్తారి పెద్దన్న,పార్టీ నాయకులు ఎం. వెంకయ్య, ఆటో వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు వై.వెంకట రెడ్డి, పండ్ల వ్యాపారుల అసోసియేషన్ నాయకులు రంగస్వామి, లాయర్ కడియం రామయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అసంఘటితరంగ కార్మికుల సంక్షేమానికి సమగ్ర చట్టం రూపొందించాలి

### సిఐటియు జిల్లా ప్రధానకార్యదర్శి యం రమేష్

(షణ్ముఖ వెలుగు, మద్రిపూడి, మే 1)

అసంఘటితరంగ కార్మికుల సంక్షేమానికి సమగ్ర చట్టం రూపొందించాలని సిఐటియు జిల్లా ప్రధానకార్యదర్శి యం.రమేష్ అన్నారు. ప్రపంచ కార్మిక దినోత్సవ సందర్భంగా మద్రిపూడి మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటరులో జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి యం.పరిశుద్ధం, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు నర్సయ్య, రోశయ్య, మోషే, ముఠా వర్కర్స్ యూనియన్ నాయకులు చేరెడ్డి శ్రీను, శ్రీనివాసుల రెడ్డి,శ్రీనులు పాల్గొన్నారు.




# ఆంధ్రప్రదేశ్ కమ్మవారి సేవా సమాఖ్య ట్రస్ట్ చైర్మన్‌గా ఎన్నికైన మండవ మురళీకృష్ణకి పలువురు అభినందనలు






(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 1)





ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం నిర్మల్ నగర్ లోని కార్యాలయంలో పత్రికా సమావేశం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ కమ్మవారి సేవా సమాఖ్య ట్రస్ట్ చైర్మన్ గా ఎన్నికైన మండవ మురళీకృష్ణ కి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ కమ్మవారి సేవా సమాఖ్య ట్రస్ట్ చైర్మన్ మండవ మురళీకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న అన్ని కమ్మ సంఘాలను కలుపుకుని సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని, ఇప్పటికే రాష్ట్రంలో 12 హాస్టల్స్ ఉన్నాయని ఈ సంఖ్య నీ పెంచుతామని అన్నారు. ఈ ట్రస్ట్ ప్రధానంగా 4 అంశాలకు ప్రాధాన్యత ఇస్తుందని విద్య, వైద్యం, స్వయం ఉపాధి, క్రీడలు వంటి అంశాలపై దృష్టి సారిస్తుందని, ఎవరైతే మెరిట్ లో ఉండి ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారో వారిని గుర్తించి ప్రోత్సహిస్తామని అన్నారు. ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం గౌరవ అధ్యక్షుడు డాక్టర్ కామేపల్లి సీతారామయ్య మాట్లాడుతూ మురళీకృష్ణ సమర్థవంతంగా సేవా కార్యక్రమాలు చేపడతారని నమ్మకంతో వారికి ఈ బాధ్యతలు పెద్దలు ఇచ్చారని, అనతి కాలంలో ప్రకాశం జిల్లా సంఘానికి గుర్తింపు తెచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో చిడిపోతు వెంకటేశ్వర్లు, అలా హనుమంతరావు, కాట్రగడ్డ రఘుపతి రావు, పాటిబండ్ల వెంకటేశ్వర్లు, అబ్బూరి నవీన్, నాగుబోయిన భాస్కరరావు,పావులూరి పద్మజ, వద్దెంపూడి సుజాత, మండవ సుబ్బారావు, బొడ్డపాటి వెంకట్, మోటుపల్లి వెంకటేశ్వర్లు చౌదరి, అంగళకుర్తి నరసింహారావు, కరిచేటి చంద్రశేఖర్ పాల్గొన్నారు ఈ సందర్భంగా నగరంలోని వివిధ సంఘాల ప్రముఖులు మురళీకృష్ణ నీ కలసి శుభాకాంక్షలు తెలిపారు.

# సిపిఎం, సిఐటియు ఆధ్వర్యంలో పలుచోట్ల జెండా ఆవిష్కరణలు, సభలు

**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, మే 1)**

ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే సందర్భంగా ఉలవపాడు మండలంలో గురువారం సిఐటియు, సిపిఎం ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా జరిగాయి. కరేడు ర్యాంపులోని పిటిపి ఫ్యాక్టరీ వద్ద సిఐటియ, పి టి పి స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మేడే వేడుకలు జరిగాయి. ఆ యూనియన్ జెండాను యూనియన్ అధ్యక్షులు సవరం శ్రీనివాసులు ఆవిష్కరించారు. జెండా ఆవిష్కరణ సభలలో 130 మంది పాల్గొన్నారు. ఉలవపాడు మండల ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సింగరాయకొండ ఆటో స్టాండ్ వద్ద సిఐటియు జెండాను ఆ యూనియన్ కోశాధికారి ఎద్దు చిన్న ఆవిష్కరణ చేశారు. ఐసిడిఎస్ ఆఫీసు వద్ద అంగన్వాడి వర్కర్స్ యూనియన్ సిఐటియు జెండాను లీడర్ సిహెచ్ ఇందిరావతి ఆవిష్కరించారు. సిపిఎం జెండాను కరేడు రామ కృష్ణాపురంలో ఆ పార్టీ సీనియర్ నాయకురాలు కామ్రేడ్ పొన్నం రామలక్ష్మమ్మ ఆవిష్కరించారు. ఉలవపాడులోని వరిగచేను సంఘంలో ఆ పార్టీ జెండాను ఆ పార్టీ నాయకురాలు కొమరగిరి శేషమ్మ ఆవిష్కరించారు. బస్టాండ్ సెంటర్లో సిపిఎం జెండాను ఆ పార్టీ మండల నాయకులు ఎస్ డి జహీర్ ఆవిష్కరించారు. కార్యక్రమాలలో పాల్గొన్న సిఐటీయూ జిల్లా నాయకులు, సిపిఎం ఉలవపాడు ప్రాంతీయ కమిటీ కార్యదర్శి జీవీబీ కుమార్ మాట్లాడుతూ చికాగో నగరంలో 8 గంటల పని దినం కోసం కార్మికులు సాగించిన వీరోచిత పోరాటం, ఆ పోరాటాన్ని అమెరికా సామ్రాజ్యవాద ప్రభుత్వం కాల్పులు జరిపి, అణచి వేసే ప్రయత్నం చేస్తే, దానిని తిప్పి కొట్టి కార్మిక వర్గం 8 మంది ప్రాణాలు కోల్పోయిన అనంతరం విజయం సాధించిందని, చికాగో అమరవీరుల స్ఫూర్తితో మేడే, 8 గంటల పని దినం సాధించబడిందని గుర్తు చేశారు. నేడు పాలకులు కాల పరిమితి లేకుండా శ్రమ దోపిడీ చేస్తున్నారని, వర్క్ ఫ్రమ్ హోమ్ పేరుతో 12 గంటల నుండి 18 గంటల దాకా పనిచేయించే పరిస్థితి ఆధునిక కాలంలో నేడు ఉన్నదని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం 4 లేబర్ కోడ్ లు తెచ్చి కార్మిక హక్కులను కాలరాసే ప్రయత్నం చేస్తుందన్నారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా మేడే స్ఫూర్తితో కార్మిక వర్గం మరో పోరాటానికి సన్నద్ధం కావాలని కార్మిక వర్గానికి సిఐటియు సిపిఎం పిలుపునిస్తుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం విధానాలకు వ్యతిరేకంగా ఈనెల 20వ తేదీన పారిశ్రామిక సమ్మె ద్వారా ప్రభుత్వానికి హెచ్చరిక చేయబోతున్నామని పేర్కొన్నారు. కరేడులో పారిశ్రామిక అభివృద్ధి పేరుతో 8500 ఎకరాలు పేదల భూమిని ప్రభుత్వం అప్పనంగా తీసుకొని కార్పొరేట్లకు అప్పజెప్పే ప్రయత్నాన్ని తిప్పికొడతామని, ఈ పాటికే అక్కడున్న నిర్వాసితులు మేము భూములు ఇవ్వమని చెబుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమాలలో కార్మికులు కర్షకులు కలిసి రావాలని కోరారు. ఈ మేడే కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు ఏలూరి నాగార్జున, గంజి శ్రీనివాసులు, ఎస్ డి గౌస్ బాషా, మల్లవరపు అంకమ్మ రావు, సిఐటియు ఉలవపాడు మండల నాయకులు పి మస్తాన్ బి, చిలకా శ్రీనివాసులు, ఎస్. కే సుల్తాన్, ఎస్ గీత, జే ప్రవీణా, ఆటో వర్కర్స్ నాయకులు డి కోటేశ్వరరావు, కెవిపిఎస్ మండల కన్వీనర్ గంజి ప్రసాద్, కరేడు ఇండో సోల్ భూముల నిర్వాసితులు జి రామకోటయ్య, గంజి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.









## రాజధాని పునర్నిర్మాణంతో భావితరాలకు బంగారు భవిష్యత్

### ఆంధ్రుల ఆత్మగౌరవం పెరిగేలా, గర్వపడేలా అమరావతి నిర్మాణం

**(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, మే 1)**



ఆంధ్రుల ఆత్మగౌరవం పెరిగేలా, గర్వపడేలా అమరావతి నిర్మాణం ఉంటుందని మాచర్ల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జున్‌రావు అన్నారు. ఆయన మాట్లాడుతూ అమరావతి ప్రజల సహాయ, సహకారాలతో శుక్రవారం పునః ప్రారంభమవుతున్న దేవువతలు పాలించిన ఆంధ్ర ప్రజల కలల రాజధాని అమరావతి ని మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ చేతుల మీదగా,ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదగా ప్రారంభించడం శుభ పరిమాణం సంతోషం వెల్లడించారు. రండి కదలిరండి సకుటుంబ సపరివారంగా తరలి రావాలన్నారు. లక్షలాదిగా పాల్గొనాలన్నారు. ప్రపంచంలోనే మొట్టమొదటిసారిగా అభివృద్ధిలో రైతులను భాగస్వాములు చేస్తూ ప్రపంచ స్థాయి రాజధాని గా మన రాజధాని ప్రజా రాజధానిగా మన అమరావతి ప్రపంచ మేటి విజనరీ లీడర్ ముఖ్యమంత్రివర్యులు మాన్య శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ప్రపంచంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన ప్రజా నేత, ప్రపంచంలో భారత్ దేశాన్ని అగ్రగామిగా నిలబెట్టిన భారత ప్రధాని నరేంద్ర మోదీ దివ్య హస్తాలతో పునః ప్రారంభ మహోత్సవం మన ఆంధ్ర ప్రదేశ్ – మన రాజధాని – మన అమరావతి,అంతర్జాతీయ స్థాయి నగరముగా రూపొందించబడటానికి శక్తివంతమైన భారత ప్రధాని మాన్య శ్రీ నరేంద్ర మోదీ దివ్య హస్తాలతో ,మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదగా పునః ప్రారంభం అవుతుందన్నారు.

**విధ్వంసం నుండి వికాసం వైపు అడుగులు**

లక్షలాదిగా పాల్గొని భారత ప్రధానికి బలం చేకూర్చి ప్రపంచానికి అంతర్జాతీయ స్థాయి నగరంగా మన అమరావతిని సగర్వంగా పరిచయం చేద్దాం. మన ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి నాయకత్వంలో కూటమి పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళామానులు, యువకులు మాచర్ల నియోజకవర్గం లోని అన్ని గ్రామాల నుంచి, మరియు అన్ని మండలాల నుంచి మాచర్ల పట్టణం నుండి వేలాదిగా తరలివెళ్లి మన రాజధానికి మద్దతుగా నిలబడదాం కార్యక్రమాని విజయవంతం చేద్దామని మాచర్ల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జునరావు పిలుపునిచ్చారు.

## కొండేపి విద్యుత్ సబ్ స్టేషన్ కార్యాలయంలో మేడే

**(షణ్ముఖ వెలుగు, కొండపి ఇన్‌ఛార్జి, మే 1)**

కొండేపి విద్యుత్ సబ్ స్టేషన్ కార్యాలయం నందు సిఐటియు ఆధ్వర్యంలో ఎస్ శివనాగబాబు అధ్యక్షతన ఘనంగా మేడే వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్, వెంకట్రావు, కేజీ మస్తాన్, కె పాపారావు, నాయక్ పాల్గొన్నారు.



## 3వ రోజుకు చేరిన కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ నిరవధిక సమ్మె

### ఒంటి కాలి పై నుంచొని నిరసన తెలిపిన కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 1)**



రాష్ట్రవ్యాప్తంగా కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ తమ న్యాయమైన సమస్యలు పరిష్కారం కోసం చేస్తున్న నిరవధిక సమ్మె న్యాయమైందని వెంటనే వారి సమస్యలు పరిష్కారం చేయాలని ప్రకాశం జిల్లా 538 కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ సమ్మె చేస్తున్నారు. వారి సమ్మె 3 వ రోజుకి చేరింది. గురువారం ఒంగోలు కలెక్టరేట్ వద్ద ఒంటి కాలపై నుంచొని నిరసన తెలిపారు. వారు మాట్లాడుతూ బీఎస్సీ నర్సింగ్ నుండి పిహెచ్డి వరకు ఉన్నత విద్య చదివినప్పటికీ వారు చేస్తున్న ఉద్యోగానికి భద్రత లేకపోవడం దారుణమన్నారు. ఒక నిర్దిష్టమైన పని లేకుండా రకరకాల పనులు చేస్తూ పనిభారం పెంచారని వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ఇచ్చిన ఆయుష్మాన్ భారత్ నిబంధనల ప్రకారం 6 సంవత్సరాలు పనిచేసిన కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లను రెగ్యులర్ చేయాలని కోరారు. ఎన్‌హెచ్ఎం ఉద్యోగులతో సమానంగా 23% ఇంక్రిమెంట్ ఇచ్చి వేతనాల చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లో ఓపి దగ్గర నుంచి అన్ని రకాల పనులు చేస్తూ గర్భిణీలకు టీబీ రోగులకు, బిపి షుగర్,చిన్న పిల్లలకి, క్యాన్సర్ పరీక్షలు అన్ని రకాల వైద్య సలహాలు,సౌకర్యాలు అందించడంలో కీలకపాత్ర పోషిస్తున్నారు. ఇలాంటి వారి కష్టాన్ని గుర్తించి ప్రభుత్వం వెంటనే సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. వైద్య రంగంలో ప్రభుత్వ లక్ష్యం నెరవేరాలని నిరంతరం పనిచేస్తున్న కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ సమస్యలు పరిష్కారం చేయడంలో నిర్లక్ష్యం ఎందుకని ప్రశ్నించారు. గత సంవత్సర కాలంగా పెండింగ్లో ఉన్న ఇన్సెంటివ్స్,అలాగే ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ అద్దె బకాయిలు, పిఎఫ్ సౌకర్యం కూడా తీసివేయడం ఏమిటని ప్రశ్నించారు. ఈ సంజీవని టెలి మెడిసిన్ సేవలు,గర్భిణీలు, టీబి రోగులు ఇతర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ప్రజలు ఎవరూ కూడా బాధపడకుండా వారికి సౌకర్యాలు అందించాలని అనుకుంటే వెంటనే కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ సమస్యలను పరిష్కారం చేసి వారి సమ్మెను విరమింప చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.



## ఏపీ పుణ్యక్షేత్రాల్లో భద్రతా లోపాలపై కేంద్ర హెూం మంత్రికి ఎంపీ గురుమూర్తి ఫిర్యాదు

**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మే 1)**

రాష్ట్రంలోని ముఖ్యమైన దేవాలయాల్లో పరిపాలనా లోపాలు, తరచూ జరుగుతున్న భద్రతా వైఫల్యాలపై వెంటనే సమగ్ర విచారణ చేపట్టాలని డా.మద్దిల గురుమూర్తి కేంద్ర హెూం మంత్రి అమిత్ షాకి మరోసారి లేఖ రాశారు. విశాఖపట్నం జిల్లా సింహాచలం దేవాలయంలో చందనోత్సవం సందర్భంగా గోడ కూలి ఏడుగురు భక్తులు ప్రాణాలు కోల్పోయిన విషయాన్ని గూర్చి ఆయనకి ఈ లేఖ ద్వారా ఫిర్యాదు చేశారు. గోడ నిర్మాణంలో సరైన ఇంజనీరింగ్ పద్ధతులు పాటించక పోవడం, నాణ్యత లేని మెటీరియల్ ఉపయోగించడం తీవ్ర నిర్లక్ష్యానికి నిదర్శనమని ఎంపీ ఈ లేఖలో పేర్కొన్నారు. రాష్ట్రంలోని పలు పుణ్యక్షేత్రాలలో ఇటీవల జరిగిన సంఘటనలని ఈ లేఖ ద్వారా ఆయన దృష్టికి తీసుకెళ్లారు. శ్రీకాకుళం జిల్లా శ్రీకూర్మంలోని శ్రీ కూర్మనాథ స్వామి ఆలయంలో భక్తులు పవిత్రంగా బావించే అరుదైన నక్షత్ర తాబేళ్లు అనుమానాస్పద పరిస్థితుల్లో మరణించడం, పోస్టుమార్టం చేయకుండానే వీటి దహనం చేయడం చట్టాలను, సంప్రదాయాలను ఉల్లంఘించడమే అని తెలిపారు. తిరుమలలో భద్రతా వ్యవస్థ పూర్తిగా తలకిందులైందని, జనవరి 8న వైకుంఠ ద్వార దర్శన కౌంటర్ల క్యూ లైన్లలో జరిగిన దురదృష్టకరమైన తొక్కిసలాట తర్వాత కూడా టీటీడీ పరిపాలనలో ఎలాంటి మార్పు రాకపోవడం బాధాకరం అన్నారు. ఇటీవల కాలంలో మూడంచెల భద్రతా వ్యవస్థను దాటి ఒక భక్తుడు పాదరక్షలతో సింహ ద్వారం వరకు వెళ్లడం వ్యవస్థలోని లోపాలు కొట్టొచ్చినట్లు కనపడుతున్నాయని తెలిపారు. అలాగే టిటిడి గోశాలలో 100 కంటే ఎక్కువ గోవులు మరణించిన ఘటన గురించి ప్రస్తావిస్తూ గోశాల నిర్వహణలో నిర్లక్ష్యం, గోవులకి నాణ్యతలేని దాణా అందించడం, వైద్య సేవల లోపం, అజాగ్రత్త వెరసి గోవుల మరణానికి కారణమయ్యాయని ఇవన్నీ కూడా పాలనా విఫలమయింది అనేందుకు నిదర్శనాలని ఈ లేఖ లో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో భద్రతా వైఫల్యలపై వెంటనే ప్రత్యేక విచారణకు ఆదేశించాలని, బాధ్యులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్ర హెూం మంత్రి అమిత్ షాకి విజ్ఞప్తి చేశారు. భక్తుల విశ్వాసాన్ని పునరుద్ధరించేందుకు, భద్రతను బలోపేతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వ జోక్యం అవసరమని ఎంపీ కోరారు. భారత దేశం యొక్క ఆధ్యాత్మిక వారసత్వాన్ని రక్షించాల్సిన బాధ్యత అందరి మీద ఉందని ఈ సందర్భంగా ఎంపీ గురుమూర్తి తెలియజేశారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో సర్పంచ్ మేళం శివ నారాయణ

**(షణ్ముఖ వెలుగు, మద్రిపూడి, మే 1)**

మండలంలోని కాకర్ల పంచాయితీలోని శివరాయునిపేట గ్రామంలో తరిమెళ్ళ మోషే పెన్షన్ తీసుకుంటూ గత నెలలో చనిపోయారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన స్పోస్ పెన్షన్ కార్యక్రమం లో భాగంగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంఘిక సంక్షేమ సచివాలయ శాఖ మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి గారి ఆదేశాల మేరకు ఈరోజు తరిమెళ్ళ మోసి భార్య తరిమెళ్ళ కోరికమ్మ కి ఈ నెలలో పెన్షన్ అందించడం జరిగింది. పెన్షన్ అందుకున్నందుకు గాను లబ్ధిదారులు ముఖ్యమంత్రి, మంత్రికి ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాకర్ల గ్రామ సర్పంచ్ మేళం శివ నారాయణ, నీటి సంఘం ప్రెసిడెంట్ రామిరెడ్డి, సిహెచ్ బ్రహ్మయ్య, తరిమెల ప్రభుదాసు, సచివాలయం సిబ్బంది, లైన్మెన్ సురేష్ పాల్గొన్నారు.



## రోడ్లు పునఃనిర్మాణానికి రూ.985 లక్షలు మంజూరు

**(షణ్ముఖ వెలుగు, అద్దంకి, మే 1)**



అద్దంకి నియోజకవర్గంలోని రోడ్లు పునఃనిర్మాణానికి ఏపీ పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ రూ.9కోట్ల 85లక్షల రూపాయల నిధులు మంజూరు చేస్తూ నేడు జీవో 309 ను విడుదల చేసింది. అద్దంకి మండలంలో శాంతినగర్, వెంపరాల, ఉప్పలపాడు, మైలవరం రూ.510లక్షలు, బల్లికురవ మండలం కొప్పెరపాడు నుండి జమ్మలమడక వయా కొత్తూరు, వెలమవారిపాలెం వరకు రూ.475 లక్షలు మంజూరు అయినట్లు మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు.

## నారాయణాద్రి ఎక్స్‌ప్రెస్‌లో దోపిడి



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మే 1)**

సికింద్రాబాద్ నుంచి తిరుపతికి వెళ్లే నారాయణాద్రి ఎక్స్ప్రెస్‌లో గురువారం వేకువ జామున దోపిడీ జరిగింది. కావలి, బిట్రగుంట రైల్వే స్టేషన్ల మధ్య శ్రీ వెంకటేశ్వర పాలెం సమీపంలో దొంగలు బీభత్సం సృష్టించారు. ఈ ఎక్స్ప్రెస్‌కు ముందు ఒక రైలు వెళ్లడంతో ముందు వెళ్లిన ఓ రైలు తర్వాత క్లియరెన్స్ రాకపోవడంతో కాసేపు శ్రీ వెంకటేశ్వర పాలెం రైల్వే స్టేషన్ వద్ద రైలు ఆగింది. ఆ సమయంలో దొంగలు ఎస్3, ఎస్ 4, భోగిల్లోకి ప్రవేశించారు. మహిళల మెడలోని తాళిబొట్లను తెంపుకొని పోయారు. ఇదే తరహాలో గత 15 రోజుల క్రితం అల్లూరు రోడ్డులో జరిగిన విషయం తెలిసిందే.

## మే 3న పొదలకూరుకు మంత్రి సత్య కుమార్ రాక

**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మే 1)**

మే మూడో తేదీ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా పొదలకూరు రానున్నారు. ఆయన పొదలకూరులోని పట్టణంలో ఉన్న సామాజిక ఆరోగ్య కేంద్రంలో మంత్రి డయాలసిస్ సెంటర్ ను ప్రారంభిస్తున్నట్లు వైద్యాధికారి ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్వేపల్లి ఎమ్మెల్యే, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పాల్గొంటారని ఆయన పేర్కొన్నారు.

## మొపూరు సబ్ స్టేషన్ కూడలిలోనే ఘనంగా కార్మికుల దినోత్సవం

**(షణ్ముఖ వెలుగు, దక్కిలి, మే 1)**



మే ఒకటో తేదీ కార్మికులు దినోత్సవంని పురస్కరించుకొని దక్కిలి మండలం మోపురు సబ్ స్టేషన్ నందు జెండా ఎగురవేసి శుభాకాంక్షలు తెలిపారు విద్యుత్ శాఖ సిబ్బంది. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ నిరంతరం ప్రజల కోసం, కార్య నిర్వహణ కోసం పోరాడే శక్తి గా కార్మికులు ఎప్పుడు అందుబాటులో ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ సిబ్బంది డి మురళీకృష్ణ (ఎస్ పి డీసీల్) కమిటి మెంబెర్, కె ప్రసాద్ సబడివిజన్ ప్రెసిడెంట్ (యూ.ఈ.ఈ.యూ), కె మస్తానయ్య రిటైర్డ్ (సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్), వి రవిచంద్రబాబు (రిటైర్ సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్), తదితరులు పాల్గొన్నారు.

## సిఐటియు జెండాను ఆవిష్కరణ




**(షణ్ముఖ వెలుగు, కొనకనమిట్ల, మే 1)**

మండల కేంద్రం కొనకనమిట్లలో మండల పరిషత్ కార్యాలయం వద్ద ,గొట్లగట్టు, పెదారికట్ల గ్రామాలలో బస్టాండ్ సెంటర్లలో లో మేడే సందర్భంగా సిఐటియు జండాలను గురువారం ఎగురవేశారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు ఆరికట్ల శ్రీనివాసులు, పి.బాల నర్సయ్యలు మాట్లాడుతూ కార్మిక హక్కుల కోసం ఉద్యమించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మేడే ఆవశ్యకత గురించి వివరించారు. కార్పొరేటు సంస్థలు పని దినాలను పెంచే దిశగా అడుగులు వేస్తున్నారని వారి ఆలోచన విధానాన్ని తిప్పి కొట్టాల్సిన ఆవశ్యకత అవసరం ఎంతైనాఉందన్నారు. కార్మికుల ఐక్యత, మేడే వర్ధిల్లాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఆరికట్ల శ్రీనివాసులు, పి బాల నరసయ్య, గార్లదిన్నె మాజీ ఎంపిటిసి మిట్నాల పెద్దన్న, అంగన్వాడి కార్యకర్తలు నిశినం రాణి, పత్రా విజయకుమారి, పి సునీత, నాగమణి, కవిత ,ఎల్లమ్మ ,భవన కార్మికులు ఎన్ రమేష్ , పీ గిరి, విఓఏలు కే ప్రసాద్, బాలకోటయ్య, లింగోజిలు, పాల్గొన్నారు.

# కరుడుగట్టిన నేరస్తులు దొరుకుతున్నారు కానీ కాకాణి మాత్రం పత్తాలేడు

**తప్పులు మీద తప్పులు చేశాడు కాబట్టే పిరికిపందలా పారిపోయాడు**
**ఇంటర్నేషనల్ నేరస్తులు దొరుకుతున్నారు కానీ కాకాణి దొరకడం లేదు**
**దొంగలను మించిన గజదొంగగా గోవర్ధన్ రెడ్డి అవతరించాడు**
**అలాంటి వ్యక్తి నాయకత్వంలో నడుస్తున్న వైసీపీ నాయకులు, కార్యకర్తలను చూస్తే జాలేస్తోంది**
**కాకాణి ఆచూకీ తెలిసిన వారు వెంటనే పోలీసులకు తెలియజేయాలని పిలుపు**
**ప్రతి నెలా ఒకటో తేదీనే పింఛన్ల పంపిణీ పండగలా జరుగుతోంది**
**సోమిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి**





**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మే 1)**

కరుడుగట్టిన నేరస్తులు దొరుకుతున్నారు..కాకాణి మాత్రం పత్తాలేడని సర్వేపల్లి తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. తప్పులు మీద తప్పులు చేశాడు కాబట్టే పిరికిపందలా పారిపోయాడని ఆరోపించారు. ఇంటర్నేషనల్ నేరస్తులు దొరుకుతున్నారు కానీ కాకాణి దొరకడం లేదన్నారు. దొంగలను మించిన గజదొంగగా గోవర్ధన్ రెడ్డి అవతరించాడు. అలాంటి వ్యక్తి నాయకత్వంలో నడుస్తున్న వైసీపీ నాయకులు, కార్యకర్తలను చూస్తే జాలేస్తోంది. కాకాణి ఆచూకీ తెలిసిన వారు వెంటనే పోలీసులకు తెలియజేయాలని పిలుపునిచ్చారు. తోటపల్లిగూడూరు మండలం విలుకానిపల్లి పంచాయతీలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ సందర్భంగా సర్వేపల్లి తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఈ వ్యాఖ్యలు చేశారు. రూ.30 పింఛన్ పథకాన్ని ప్రారంభించింది నందమూరి తారక రామారావు....సంక్షేమానికి మారుపేరు తెలుగుదేశం పార్టీ అని గుర్తు చేసారు. రూ.200 ఉన్న పింఛన్ ను రూ.1000కి, రూ.2 వేలకు పెంచిన ఘనత మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిది అని కొనియాడారు. రూ.2 వేలు నుంచి రూ.3 వేలకు పెంచడగానికి జగన్ రెడ్డికి ఐదేళ్లు పట్టిందన్నారు. గత ఏడాది జరిగిన ఎన్నికల సందర్భంగా మా నాయకుడు చంద్రబాబు నాయుడు పింఛన్ ను రూ.4 వేలకు పెంచుతానని హామీ ఇచ్చారు...అధికారంలోకి వచ్చిన రోజు నుంచి కాకుండా హామీ ఇచ్చిన రోజు నుంచే పింఛన్ పెంపును అమలులోకి తెచ్చిన గొప్పనాయకుడాయన అన్నారు. ప్రతి నెలా ఒకటో తేదీనే లబ్ధిదారులకు పింఛన్లు అందుతున్నాయి...సెలవులు, పండగలు ఉంటే ఒక రోజు ముందే లబ్ధిదారుల ఇళ్లకు పింఛన్లు పంపుతున్నారు. మేమేమో అభివృద్ధి, సంక్షేమంపై దృష్టి పెట్టివుంటే వైసీపీ జిల్లా అధ్యక్షుడు కాకాణి మాత్రం ఎటు పారిపోయాడో అర్థం కావడం లేదన్నారు. మోస్ట్ వాంటెడ్ అంటూ...ఫొటోలు పట్టుకుని పోలీసులు ఊరూరు తిరుగుతూ జల్లెడ పడుతున్నారు. కరుడుగట్టిన నేరస్తులను, విదేశాల్లో దాక్కున్న వారిని కూడా పట్టేస్తున్నారు...ఈ కాకాణి ఏ కలుగులో నక్కివున్నాడో దొరకడం లేదన్నారు. నెల్లూరులో ఉన్నప్పుడేమో తొడలు కొట్టాడు...సవాళ్లు విసిరాడు...నోటికొచ్చినట్టు మాట్లాడాడు...ఇప్పుడేమో దొంగలా పారిపోయి మారువేషాల్లో తిరుగుతున్నాడు. ఇలాంటి వ్యక్తి నాయకత్వంలో పనిచేస్తున్న సర్వేపల్లి నియోజకవర్గ వైసీపీ నాయకులు, కార్యకర్తల పరిస్థితి జూస్తే జాలేస్తోందన్నారు. త్వరలో వైసీపీలో కేసుల్లో ఇరుక్కున్న నాయకులకు, పోలీసుల నుంచి తప్పించుకోవడం ఎలా అనే అంశంపై శిక్షణ ఇచ్చేందుకు కాకాణిని ఆ పార్టీ అధిష్టానం నియమించినా ఆశ్చర్యపోనక్కరలేదని వాపోయారు.

## సీబీజీ ప్లాంట్ ఏర్పాటు ముందుకొచ్చిన ఆస్ట్రేలియా సంస్థ

## రూ.150 కోట్ల పెట్టుబడికి ఆర్వెన్సిస్ గ్రూప్ ఆసక్తి

**ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటితో ఆస్ట్రేలియా ప్రతినిధుల బృందం భేటీ**



**(షణ్ముఖ వెలుగు, అమరావతి, మే 1)**

ఆస్ట్రేలియాకు చెందిన ఆర్వెన్సిస్ గ్రూప్ రాష్ట్రంలో కంప్రెస్డ్ బయో గ్యాస్ యూనిట్‌ను ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చింది. ఈ మేరకు తాడేపల్లిలో ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్‌తో ఆ సంస్థ ప్రతినిధులు గురువారం భేటీ అయ్యి చర్చించారు. ఈ క్రమంలో రాష్ట్రంలో పునరుత్పాదక విద్యుత్ ప్రాజెక్టుల ఏర్పాటుకు ఉన్న విస్తృత అవకాశాలను మంత్రి ఆర్వెన్సిస్ గ్రూప్ సంస్థ ప్రతినిధులకు వివరించారు. ప్రభుత్వం వైపు నుంచి పెట్టుబడిదారులకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని మంత్రి గొట్టిపాటి హామీ ఇచ్చారు. దీనిపై సంతృప్తి వ్యక్తం చేసిన ఆర్వెన్సిస్ ప్రతినిధులు రాష్ట్రంలో తొలుత ఒక సీబీజీ ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. 12 - 20 మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల ప్లాంట్‌ను సుమారు రూ. 150 కోట్ల పెట్టుబడితో నెలకొల్పుతామని మంత్రికి వివరించారు. పునరుత్పాదక విద్యుత్ రంగంలో ప్రాజెక్టుల ఏర్పాటుకు సింగిల్ విండో విధానం ద్వారా అనుమతులు మంజూరు చేస్తామని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ స్పష్టం చేశారు. ఆర్వెన్సిస్ సీబీజీ ప్లాంట్ ఏర్పాటుతో యువతకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. అదేవిధంగా ప్లాంట్ ఏర్పాటుకు ముందుకు వచ్చిన ఆర్వెన్సిస్ గ్రూప్ ప్రతినిధులను మంత్రి గొట్టిపాటి అభినందించారు.

## కార్మికుల పక్షమే కూటమి ప్రభుత్వం

**ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి**



**(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, మే 1)**

కార్మికుల పక్షమే కూటమి లక్ష్యం అని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. గురువారం అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా అన్నీ రంగాల కార్మికులకు ఓ ప్రకటనలో శుభాకాంక్షలు తెలిపారు. ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నేతృత్వంలో కార్మిక వ్యతిరేక విధానాలను రద్దు చేసి,వారికి వెన్నుదండుగా నిలబడేలా కొత్త రకం పాలనకు శ్రీకారం చుట్టారని ఆయన పేర్కొన్నారు. నాలా చట్టం రద్దు చేసి. ఉచిత ఇసుక విధానానికి తీసుకురావడం ద్వారా భవన రంగ కార్మికులతో పాటు ఆధారిత రంగాల కార్మికులను సైతం ఆదుకున్న ఘనత చంద్రబాబుకే దక్కుతోందని స్పష్టం చేశారు. 175 నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కులు తీసుకొచ్చి అన్నీ ప్రాంతాల్లో పారిశ్రామిక తోడ్పటునిచ్చి, పెద్దఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయం అని ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు.

## దేశంలోనే అతిపెద్ద సంక్షేమం పెన్షన్ల పంపిణీ

**ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు**



**(షణ్ముఖ వెలుగు, వినుకొండ, మే 1)**

దేశంలోనే అతిపెద్ద సంక్షేమ కార్యక్రమం ఏపీలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ అని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. బొల్లాపల్లి మండలం పేరూరు పాడు గ్రామంలో గురువారం నిర్వహించిన పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి చీఫ్ విప్ జీవి ముఖ్య అతిథిగా హాజరై ఆయన చేతుల మీదుగా లబ్ధిదారులకు పెన్షన్లు అందజేశారు. ఈ సందర్భంగా చీఫ్ విప్ మాట్లాడుతూ రాష్ట్రంలో 65 లక్షల మంది పెన్షన్ లబ్ధిదారులకు సకాలంలో ఈరోజు 100% పెన్షన్లు పంపిణీ చేస్తున్న ఘనత సీఎం చంద్రబాబుకే దక్కుతుందన్నారు. 200 రూపాయల పెన్షన్ను 2 వేలకు పెంచడమే కాక, చెప్పిన విధంగా 3 వేల పెన్షన్లు 4 వేలు, విభిన్న ప్రతిభావంతుల పెన్షన్ 3వేల నుండి,6 వేలు చేసి సీఎం చంద్రబాబు నాయుడు పెన్షన్ దారులను ఆదుకోవడం జరిగిందన్నారు. కొత్త పెన్షన్లకు త్వరలో ప్రభుత్వం అనుమతిస్తుందని, అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ పెన్షన్లకు దరఖాస్తులు చేసుకోవాలని ఆయన కోరారు. పేరూరుపాడు గ్రామంలో రోడ్లు, డ్రైనేజీ, అంగన్వాడి బిల్డింగ్ పలు అభివృద్ధి పనులు చేపట్టాలని గ్రామ ప్రజలు కోరిన విధంగా ఐదేళ్లలో విడతలవారీగా అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. గత వైసిపి పాలనలో గ్రామ సీమల అభివృద్ధిని నిర్వీర్యం చేశారని దుయ్యబట్టారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ ద్వారా తన 80 కోట్లు నిధులు తెచ్చి ఎస్సీ ఎస్టీ కాలనీలను అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. గత వైసిపి పాలనలో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు కేటాయించకుండా దళితవాడలకు అన్యాయం చేసిందన్నారు. తిరిగి ఎన్డీఏ ప్రభుత్వంలో సబ్ ప్లాన్ నిధులు ద్వారా నియోజకవర్గంలోని దళితవాడల్లో అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు.

**పీఎం సభను విజయవంతం చేయాలి..** అమరావతి రాజధాని పునరునిర్మాణ శంకుస్థాపన మహోత్సవానికి ప్రజలు వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు కోరారు. 50 వేల కోట్లతో అమరావతి రాజధాని అసెంబ్లీ బిల్డింగ్, రోడ్లు, డ్రైనేజీ ఇతర అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడంతోపాటు నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు ఇచ్చేందుకు ఎన్డీఏ ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. అమరావతి పునర్నిర్మాణం శంకుస్థాపనకు శుక్రవారం దేశ ప్రధాని నరేంద్ర మోడీ అమరావతి రావటం జరుగుతుందన్నారు. పీఎం సభను విజయవంతం చేసేందుకు సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, కూటమి నేతలు పిలుపునివ్వడం జరిగిందని, పల్నాడు జిల్లా నుండి వేలాదిగా రాజధాని పున నిర్మాణ శంకుస్థాపన మహోత్సవ కార్యక్రమానికి తరలిరావాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జున్ రావు గారు తదితరులు పాల్గొన్నారు.








## జాతీయ స్థాయి క్రీడా సంబరానికి వేదికగా సర్వేపల్లి










**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మే 1)**

విక్రమ సింహపురి యూనివర్సిటీలో జాతీయ స్థాయి ఇంటర్ వర్సిటీ సాఫ్ట్ బాల్ టోర్నీ గురువారం అట్టహాసంగా వీసీ అల్లం శ్రీనివాసరావు, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ప్రారంభించారు. దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి 95 విశ్వవిద్యాలయాల నుంచి క్రీడాకారులు తరలిరావడంతో కాకుటూరులోని విక్రమ సింహపురి యూనివర్సిటీ ప్రాంగణం కోలాహలంగా మారింది.

**హోరాహోరీగా సాగుతున్న పోటీలు**

సర్వేపల్లి నియోజకవర్గంలో జాతీయ స్థాయి పోటీలు నిర్వహించడం చాలా ఆనందంగా ఉందన్నారు ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి. ఈ సందర్భంగా సోమిరెడ్డి మాట్లాడుతూ క్రీడాభిమానులు తరలివచ్చి క్రీడాకారులను ప్రోత్సహించాలని పిలుపు నిచ్చారు. వివిధ రాష్ట్రాల నుంచి తరలివచ్చిన 3 వేల మందికి పైగా క్రీడాకారులు, అధికారులకు ఏ లోటూ రాకుండా చూసుకోవాలని వర్సిటీ అధికారులకు సూచన చేశారు. క్రీడాస్ఫూర్తితో క్రీడా పతిభ చాటుకోవాలని క్రీడాకారులకు పిలుపు నిచ్చారు. ఉమ్మడి ఏపీలో తాను క్రీడా మంత్రిగా పనిచేసి అనేక రాష్ట్ర స్థాయి క్రీడాపోటీలను విజయవంతంగా నిర్వహించామని వెల్లడించారు. సీఎం చంద్రబాబు నాయుడు క్రీడారంగానికి ఎనలేని ప్రాధాన్యమిస్తున్నారని, రాజధాని అమరావతిలో ఇంటర్నేషనల్ స్థాయి స్టేడియం నిర్మించే సన్నాహాల్లో ఉన్నారని, ఇటీవలే ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు కూడా క్రీడాపోటీలు నిర్వహించారని గుర్తుచేశారు సోమిరెడ్డి. భవిష్యత్తులో మరిన్ని జాతీయ స్థాయి ఈవెంట్స్ నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామన్న వీసీ శ్రీనివాసరావు తెలిపారు.

## వీధుల్లో స్వయంగా తిరిగి సమస్యలు తెలుసుకున్న కమిషనర్ కె ఎల్ నారాయణరెడ్డి



**(షణ్ముఖ వెలుగు, పొదిలి, మే 1)**

నగర పంచాయతీ పరిధిలో పారిశుధ్య పరిస్థితుల పై కాటూరివారిపాలెం ఎస్టీ కాలనీ, నాయి బ్రాహ్మణుల కాలనీ, చిన్న బస్టాండ్, పెద్ద బస్టాండ్ సెంటర్లు, ఆంజనేయ స్వామి వీధిలో స్వయంగా దగ్గరుండి నాయకులతో కలిసి నగర పంచాయతీ కమిషనర్ కె ఎల్ నారాయణరెడ్డి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు చెత్తను రోడ్లపై వేయకుండా నగర పంచాయతీ వారు ఏర్పాటు చేసిన డస్ట్ బిన్లలో వేయాలని కోరారు. పారిశుధ్యం పై ప్రజల్లో సరైన అవగాహన వచ్చిన రోజునే స్వచ్ఛ నగర పంచాయతీ సాధ్యమని చెప్పారు. ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని స్వచ్ఛ నగర పంచాయతీకి సహకరించాలని కమిషనర్ కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కాటూరి నారాయణ ప్రతాప్, మండల తెలుగు యువత అధ్యక్షులు పోపూరి నరేష్ బాబు, మావిళ్ళపల్లి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## సీఎంకు ఘనంగా వీడ్కోలు పలికిన ప్రజా ప్రతినిధులు, అధికారులు

**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మే 1)**

ఆత్మకూరు పర్యటన ముగించుకున్న సీఎం చంద్రబాబు నాయుడు సాయంత్రం 5.15 గంటలకు ఆత్మకూరు బీసీ గురుకుల పాఠశాల వద్ద ఏర్పాటుచేసిన హెలీప్యాడ్ నుంచి విజయవాడకు బయలుదేరారు. సీఎంకు వీడ్కోలు పలికిన వారిలో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావు, ఎమ్మెల్సీ బల్లి కల్యాణ్ చక్రవర్తి, జిల్లా కలెక్టర్ ఆనంద్, ఎస్పీ కృష్ణకాంత్, జాయింట్ కలెక్టర్ కార్తీక్, స్థానిక ప్రజాప్రతినిధులు ఉన్నారు.


On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# కొండ కృష్ణారెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా అన్నదానం

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మే 1)

బీఎంఆర్ యువసేన అధ్యక్షులు సమీఉల్లా మాట్లాడుతూ గురువారం విశ్వనాథరావు పేటకు చెందిన నాయకులు కొండా శ్రీకాంత్‌రెడ్డి తండ్రి కొండా కృష్ణరెడ్డి వర్ధంతి సందర్భంగా ముంగుమూరు ఆదరణ కేంద్రంలో, హైవే మీద అనాధలకు



ప్రజలకు అన్నదానం ,స్వీట్లు, పండ్లు పంచారు. అంతేగాక శ్రీకాంత్‌రెడ్డిని వారి కుటుంబ సభ్యులని ఆ దేవుడు నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. శ్రీకాంత్‌రెడ్డి ఇప్పుడే కాదు, గతంలో కూడా చాలా సేవా కార్యక్రమాలు చేశారు. రాబోయే రోజుల్లో కూడా ఇంకా ఇంకా చాలా సేవా కార్యక్రమాలు చేయాలని సమీఉల్లా కోరారు. ఈ కార్యక్రమంలో భాస్కర్‌రెడ్డి, మురళీ ప్రసాద్‌రెడ్డి, అనీల్ కుమార్‌రెడ్డి, చెన్నారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో

# ప్రపంచ కార్మికుల దినోత్సవ వేడుకలు



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, మే 1)

మాచర్ల పట్టణంలోని ఏపీ స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ భవనం నందు దళిత ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ప్రపంచ కార్మికుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొదటగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిస్తూ జోహార్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, మేడే వర్ధిల్లాలి ,కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి అని నినాదాలు చేశారు.ఈ సందర్భంగా దళిత బహుజనసంక్షేమ సేవా సంఘం వ్యవస్థాపకులు ,రాష్ట్ర అధ్యక్షులు, కుక్కమూడి ప్రసాద్ మాట్లాడుతూ కార్మికులందరికీ మేడే శుభాకాంక్షలు తెలియజేశారు.ఆయన మాట్లాడుతూ కార్మికులు 8 గంటల పని దినాల కొరకు పోరాడి ప్రాణాలర్పించిన రోజును గుర్తు చేసుకుంటూ వారు కార్మికుల విజయాన్ని, ఐక్యతను చాటుచూ ప్రపంచ కార్మికులందరూ మే1 తేదీన ప్రపంచ కార్మిక దినోత్సవం జరుపుకుంటారని అన్నారు. ఈ దేశంలో కార్మిక హక్కులు చట్టాలను చేసింది డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని రాజ్యాంగం కార్మికులకు కల్పించిన హక్కులను చట్టాలను సక్రమంగా అమలు చేయాలన్నారు. దళిత బహుజన భీమ్సేన రాష్ట్ర అధ్యక్షులు పేరుపోగు జార్జి మాట్లాడుతూ అమెరికాలోని చికాగో నగరంలో జరిగిన కార్మిక ఉద్యమం నేటి ప్రపంచవ్యాప్తంగా సాధించిన విజయాలను గుర్తు చేసుకుంటూ మేడే కార్యక్రమం జరుపుకుంటారని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆర్టికల్ 32 ప్రకారం స్త్రీ, పురుష భేదం లేకుండా అందరికీ సమానమైన హక్కులు కల్పించి, ఈ దేశంలో కార్మిక శాఖ మంత్రిగా ఆయన అందించిన సేవలు కొనియాడారు. సీనియర్ దళిత నాయకుడు య జక్రయ్య మాట్లాడుతూ గత ప్రభుత్వం కార్మికులను వాళ్ళ చట్టాలను కాల రాశారని కార్మిక శాఖ సంక్షేమ బోర్డును నిర్వీర్యం చేశారని రాష్ట్రంలో ఉన్న కార్మికులు వలసల వెళ్ళటం జరిగిందని, అందుకుగాను కార్మికులంతా ఐక్యంగా ఉండి గత ప్రభుత్వాన్ని ఓడించారని అన్నారు ప్రస్తుతం అధికారంలో ఉన్న ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కార్మికుల యొక్క చట్టాలను హక్కులను అమలు చేయాలని సంక్షేమ బోర్డును కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. మాచర్ల నియోజకవర్గం బిసిమహిళా నాయకురాలు కొరదల జ్యోతి మాట్లాడుతూ కార్మికులంతా ఐక్యంగా మేడే కార్యక్రమం జరుపుకోవడం సంతోషంగా ఉందని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మహిళా కార్మికుల కోసం వారి హక్కుల కోసం ఎంతో కృషి చేశారని అన్నారు.శ్రీవీరబ్రహ్మేంద్ర జాతీయ ప్రజా హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షుడు గురజాల అప్పారావు మాట్లాడుతూ మే 1న కార్మికులంతా ఘనంగా మేడే కార్యక్రమాలు జరుపుకుంటారని చికాగో నగరంలోకార్మికులకు మరణించిన కార్మికులకు గుర్తు చేసుకుంటూ కార్మిక వర్గ పోరాట ప్రథమకు గుర్తుగా ఈ మే డే కార్యక్రమాన్ని కార్మికులంతా జరుపుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జమ్మలమడక మాజీ ఎంపీటీసీ పరిమళ రాజారావు, గోపవరపు నలిని, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ భవన్‌లో మేడే వేడుకలు

## 1104 ఆధ్వర్యంలో ఘనంగా కార్యక్రమం

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 1)



ఒంగోలు డివిజన్ విద్యుత్ భవన్ ప్రాంగణంలో 1104 యూనియన్ తరపున మేడే దినోత్సవ కార్యక్రమం పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కార్యక్రమానికి





ముఖ్యఅతిథిగా హాజరైన విద్యుత్‌శాఖ ఈఈ మాకినేని హరిబాబు మాట్లాడుతూ కార్మికుల శ్రేయస్సు కోసం హక్కుల పరిరక్షణ కోసం శ్రమజీవుల బ్రతుకులలో వెలుగులు నింపుటకై తమ ప్రాణాలను సైతం లెక్క చేయక అసువులు బాసిన అమరవీరులను, వారి ప్రాణ త్యాగాలను స్మరించుకోవాలని అన్నారు. అమరవీరుల త్యాగమే అన్నారు. ఈసందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బాబాసాహెబ్ అంబేద్కర్, పూలే విగ్రహాలకు పూలమాల తో విప్లవ జోహార్లు తెలిపారు. తదుపరి ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం ప్రారంభం చేసారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు రాచగర్ల సంజీవరావు, 1104 యూనియన్ జండా ఆవిష్కరణ చేసారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూర్యుడు కాంతిని వెదజలుతుంటే రాత్రి సమయంలో విద్యుత్ కార్మికుడు నిరంతర కష్టముతో వెలుగును నింపుతున్నాడని, అటువంటివారే విద్యుత్ కార్మికులన్నారు. ప్రాంతీయ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఏవి ప్రతాప్, ఒంగోలు డివిజన్ అధ్యక్షులు వహాబ్, కార్యదర్శి నరసింహరావు, డివిజన్ కార్యనిర్వహక అధ్యక్షులు వెంకటేశ్వర్లు, కోటయ్య, రాంప్రసాద్, హరికృష్ణ, దుర్గ ప్రసాద్, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక దశలో గుర్తిస్తే క్యాన్సర్ మటుమాయం డాక్టర్ బిందు ప్రియాంక

### స్విమ్స్ ఆధ్వర్యంలో డి వడ్డిపల్లి, పాతనాలపాడులో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్



(షణ్ముఖ వెలుగు, దక్కిలి, మే 1)

ప్రాథమిక దశలో క్యాన్సర్ ను గుర్తిస్తే నివారణ సాధ్యమవుతుందని దక్కిలి పిహెచ్ సి వైద్యాధికారిణి డాక్టర్ డి.బిందు ప్రియాంక తెలిపారు. తిరుపతి శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ(స్విమ్స్) ఆధ్వర్యంలో గురువారం దక్కిలి మండలం దక్కిలి పిహెచ్ సిలోని డి.వడ్డిపల్లి, పాతనాలపాడు గ్రామాల్లో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సహకారంతో తిరుపతి జిల్లాలో రెండు పింక్ బస్సుల ద్వారా మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ వేగవంతంగా జరుగుతోంది. బిపి, షుగరు పరీక్షలతోపాటు పింక్ బస్సులో మహిళలు, పురుషులకు నోటి క్యాన్సర్ పరీక్షలు, మహిళలకు రొమ్ము క్యాన్సర్ నిర్ధారణకు మామోగ్రామ్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నిర్ధారణ కోసం పాప్ స్మియర్ పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. మహిళలు, పురుషులు విశేషంగా విచ్చేసి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకున్నారు. స్విమ్స్ డైరెక్టర్ కమ్ వైస్ చాన్సలర్ డాక్టర్ ఆర్వీ కుమార్ ఆదేశాల మేరకు కమ్యూనిటి మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ కె.నాగరాజ్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమాల్లో స్విమ్స్ మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ చైతన్య భాను, డాక్టర్ హరిత, సర్పంచులు సి.నాగమణెమ్మ, వి.చెంచమ్మ, పంచాయతీ కార్యదర్శులు వి.హరి, వెంకటేశ్వర్లు, స్థానిక నాయకులు ఇ.రాంబాబు, కె.శ్రీనివాసులు, రామచంద్రయ్య, వి.యువరాజు, రాములు, ఏఎన్ఎంలు సునంద, మంజుల, స్థానిక వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కందుల

(షణ్ముఖ వెలుగు, పొదిలి, మే 1)

పొదిలి పట్టణంలోని పెద్ద బస్టాండ్ సెంటర్ వద్ద టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్ ఆధ్వర్యంలో ఈ వేసవి కాలంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలకు కూలింగ్ నీటిని అందించేందుకు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజల కోసం ఏర్పాటు చేసిన అల్పాహారాన్ని ఎమ్మెల్యే చేతుల మీదుగా స్వయంగా వడ్డించారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ కమిషనర్ కె ఎల్ నారాయణరెడ్డి, మెడికల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ స్వర్ణ గీత, పొదిలి ఏఎంసి ఛైర్మన్ డాక్టర్ సయ్యద్ ఇమాంసా, కాంట్రాక్టర్, తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి ఆవులూరి యలమంద, మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు మీగడ ఓబుల్‌రెడ్డి, ముల్లా ఖుద్దూస్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్ (పండు), మాజీ జడ్పీటిసి సభ్యులు కాటూరి వెంకట నారాయణబాబు, మాజీ సర్పంచ్ కాటూరి నారాయణ ప్రతాప్, శివాలయం ప్రతిపాదిత ఛైర్మన్ ఒగ్గు వెంకటరామయ్య, మాజీ శివాలయం ఛైర్మన్ సామంతపూడి నాగేశ్వరరావు, మాదాలవారిపాలెం సొసైటీ ప్రెసిడెంట్ యర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, ముస్లిం మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు షేక్ రసూల్ మహమ్మద్, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ గౌస్ భాష, రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి ఎస్ ఎం భాష, మండల తెలుగు యువత అధ్యక్షులు పోపూరి నరేష్‌బాబు, మండల ప్రధాన కార్యదర్శి కాటూరి శ్రీను, నగర పంచాయతీ ఎస్సీసెల్ అధ్యక్షులు జ్యోతి మల్లిఖార్జున, ముని శ్రీనివాసులు, సానికొమ్ము వెంకటేశ్వరరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ షేక్ జిలాని, తానికొండ వెంకట్రావు, సామి రాజ, మహిళా నేతలు సోమిశెట్టి శ్రీదేవి, కిరణ్మయి, షేక్ షహనాజ్, ఇతర టిడిపి కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.








# లేబర్ కోడ్స్ రద్దు చేసేంతవరకు కార్మిక వర్గం పోరాడాలి




(షణ్ముఖ వెలుగు, పొదిలి, మే 1)

కార్మిక హక్కులను హరించే లేబర్ కోడ్స్ ను రద్దుచేయాలని, 8గంటల పనిదినం కాపాడుకోవడమే నేటి మే డే కర్తవ్యమని సిఐటియు జిల్లా ప్రధానకార్యదర్శి యం.రమేష్ అన్నారు.కార్మికులను యజమానులకు బానిసలుగా మర్చేలా లేబర్ కోడ్స్ ను తీసుకురావడానికి వ్యతిరేకిస్తూ మే 20న దేశవ్యాప్త సమ్మెలో కార్మికవర్గం అంతా పాల్గొని ప్రభుత్వాన్ని స్తంభింప చేయాలని అన్నారు.పొదిలిలో పలుచోట్ల కార్మికులు జెండా ఆవిష్కరణలు చేసుకొని అనంతరం చిన్న బస్టాండ్ నుండి పెద్ద బస్టాండ్ వరకు ప్రదర్శన చేసారు. ఈ మేడే లో యు.టి.యఫ్.జిల్లా అధ్యక్షులు యస్.కె.అబ్దుల్ హై, జిల్లా కార్యదర్శి పి బాలవెంకటేశ్వర్లు, జనవిజ్ఞాన వేదిక నాయకులు గొనే శ్రీను, తోట శ్రీనివాసులు, సిఐటియు పొదిలి మండల కార్యదర్శి బి కోటేశ్వరావు, నాయకులు వి ప్రభుదాసు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు డి సుబ్బయ్య, కె వి నరసింహం, సివిల్ సప్లై హామాలీ యూనియన్ నాయకులు కె వెంకటయ్య, కె ప్రసాద్, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు యస్ కె మస్తాన్ వలి, డి పాపారావు, మోటార్ బైక్ మెకానిక్స్ యూనియన్ అధ్యక్షులు యుద్దం శ్రీను, హనుమంతారెడ్డి, ఫ్రూట్ వెండర్స్ నాయకులు యస్.కె సుభాని, చెక్క రిక్షా వర్కర్స్ యూనియన్ నాయకులు శ్రీను, సుబ్బారావు, మిని ట్రాలీ ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు యస్.కె జిలాని, వెంకటేష్, అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ నాయకులు యం శోభ, మధ్యాహ్న భోజన పథకం నాయకులు వి వినోద్, బజారు ముఠా వర్కర్స్ యూనియన్ నాయకులు రమణయ్య, గురవయ్య, చెన్నయ్య, యస్.డబ్ల్యు.యఫ్ నాయకులు యం.సురేష్, శ్రీను, యస్ వెంకటేశ్వర్లు, గోపాల్ మిత్ర జిల్లా అధ్యక్షులు జి రాంబాబు, ప్రైవేట్ ఎలక్ట్రీషియన్ నాయకులు వి దాసు, రామచంద్రారెడ్డి, కిషోర్ పాల్గొన్నారు.








## జిల్లా కేంద్ర గ్రంధాలయంలో వేసవి విజ్ఞాన తరగతులు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 1)

జిల్లా కేంద్ర గ్రంధాలయం ఒంగోలు గురువారం వేసవి విజ్ఞాన తరగతులలో భాగంగా 4వ రోజు ఉపగ్రంథపాలకురాలు బొమ్మల కోటేశ్వరి పర్యవేక్షణలో కార్యక్రమాలు జరిగాయి.4వ రోజు 36 మంది విద్యార్థులు హాజరయ్యారు. మెడిటేషన్ లక్ష్మి, హేమలు పిల్లలచే ధ్యానం చేయించారు. స్పోకెన్ ఇంగ్లీషు, గ్రామర్‌లో సెంటెన్స్‌సె గురించి పిల్లలకు వెంకయ్య బోధించటం జరిగింది. పుస్తక పఠనం, స్టోరీ టెల్లింగ్ - మరో గ్రంథాలయ ఉద్యమ కారులు మంచికంటి వెంకట్ విద్యార్థినీ , విద్యార్థులచే కథలు చదివించడం, కథలు చెప్పించడం, పుస్తకాలు చదివించడం జరిగింది. యోగా క్లాస్ - టి.శ్రీనివాసరావు పిల్లలతో యోగాసనాలు చేయించారు. క్రాఫ్ట్, లూసిడా హ్యాండ్ రైటింగ్ నందు ఆర్. బిందుమణి పిల్లలకు శిక్షణ ఇచ్చారు. స్పేర్ టైం యాక్టివిటీస్ - డి.ప్రసాద్ ,జన విజ్ఞాన వేదిక అధ్యక్షులు, ఉపాధ్యాయులు పిల్లలకు జానపద గీతాలు నేర్పించారు. ఈ వేసవి విజ్ఞాన తరగతులను జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కాసు ఆదిలక్ష్మి సందర్శించి, పిల్లలను, రిసోర్స్ పర్సన్స్‌ను కార్యక్రమాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి గ్రంథాలయంలో సభ్యత్వం తీసుకోవాలని, వేసవిజ్ఞాన శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని జ్ఞానాన్ని పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది మరియు పాఠకులు పాల్గొన్నారు.

## కందుకూరు పట్టణంలో ఘనంగా 139వ మే డే వేడుకలు

(షణ్ముఖ వెలుగు, కందుకూరు, మే 1)



కందుకూరు పట్టణంలోని పలు ప్రాంతాల్లో సిపిఐ, ఏఐటియుసి ఆధ్వర్యంలో గురువారం కార్మికులు కర్షకులు పండుగగా నిర్వహించుకున్న మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు ప్రాంతాల్లో అరుణ పతాకం రెపరెపలాడింది.

# ఆ ముగ్గురు పిల్లల బాగోగులు ప్రభుత్వమే భరిస్తుంది

## భరోసా ఇచ్చిన రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి, జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా







**(షణ్ముఖ వెలుగు, మర్రిపూడి, మే 1)**

మండల కేంద్రమైన మర్రిపూడి ఎస్సీ కాలనీలో తల్లిదండ్రులను కోల్పోయి, అనాథులైన ఆ ముగ్గురు పిల్లలు భవిష్యత్తు విషయంలో పిల్లల బాగోగులు ప్రభుత్వమే భరిస్తుందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి, జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా భరోసా ఇచ్చారు. రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి ఆదేశాలతో జిల్లా యంత్రాంగం స్పందించింది. కలెక్టర్ తమీమ్ అన్సరియా ఆదేశాలను అనుసరిస్తూ ఐ సి పి ఎస్ , ఐసిడిఎస్ అధికారులు బాధ్యత కుటుంబాలను పరామర్శించారు. పిల్లల భవిష్యత్తుకు సంబంధించి అంత ప్రభుత్వమే భరిస్తుందని బాలల సంరక్షణ అధికారి ఐ శ్రీలక్ష్మి ఈ సందర్భంగా తెలిపారు. గురువారం అకాల మృతి చెందిన కొండ్రు మౌనిక అంత్యక్రియలు జరిగాయి. అనంతరం అధికారులు ముగ్గురు అనాధలైన పిల్లలను, సంరక్షకులను స్వయంగా మాట్లాడి ప్రభుత్వం నుండి ఏ విధమైన సహాయం కావాలో అని అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా పిల్లల చదువుల విషయంలో గురుకుల పాఠశాలలు, కస్తూర్బా పాఠశాలలో లేదా ప్రభుత్వం పరిధిలో నిర్వహిస్తున్న హోములు, ఆశ్రమాలలో చదువుకునేందుకు అవకాశం కల్పిస్తామన్నారు. ముఖ్యంగా మిషన్ వాత్సల్య పథకం వర్తించే విధంగా సహాయం చేస్తామని జిల్లా కలెక్టర్ ఆదేశాలతో మీ గృహానికి రావడం జరిగిందన్నారు. ప్రభుత్వం నుండి ఏ విధమైన సహాయం కావాలో నిర్ణయం మీదేనని అధికారులు అన్నారు. ఈ సందర్భంగా పిఓ శ్రీలక్ష్మి ముగ్గులు పిల్లలు కొండ్రు అరవింద్ (12) , కొండ్రు మేషక్ (10), కొండ్రు రూబిక (7)లతో ఆప్యాయంగా మాట్లాడుతూ పిల్లల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. పిల్లలు భవిష్యత్తుపై త్వరలో నిర్ణయం తీసుకొని చెబితే ప్రభుత్వం నుండి సహాయ, సహకారాలు అందిస్తామని తెలిపారు. సిడిపిఓ మాధవి లత మాట్లాడుతూ వేసవి సెలవులను దృష్టిలో ఉంచుకొని జూన్ 12వ తేదీ వరకు ముగ్గురు పిల్లలకు అంగన్‌వాడీ కేంద్రంలో మధ్యాహ్న భోజనం అందిస్తామని బాధిత కుటుంబానికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ బి సుచరిత, మహిళా పోలీస్ కృష్ణవేణి, అంగన్‌వాడీ కార్యకర్తలు ముంగర కేజీయమ్మ, కె పి హైమావతి, గ్రామ పెద్దలు, బాధిత కుటుంబ సభ్యులు, తదితరులు ఉన్నారు.

# విద్యుత్ కార్మికుల సేవలు అభినందనీయం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి





**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, మే 1)**

రాష్ట్రంలోని విద్యుత్ కార్మికుల సేవలు అభినందనీయమని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్-1104 ఆధ్వర్యంలో స్థానిక విద్యుత్ శాఖ డివిజన్ కార్యాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన నూతన యూనియన్ బోర్డు, యూని యన్ జెండాను గురువారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మొదటగా స్థానిక తర్లుపాడు రోడ్డులోని ఆంజనేయస్వామి దేవాలయం దగ్గర ప్రత్యేక పూజలు నిర్వహిoచి అక్కడ నుండి డివిజన్ కార్యాలయ ప్రాంగణం వరకు విద్యుత్ కార్మికులతో కలసి భారీ ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం ఎ.పి.ఇ.ఇ.యు. - 1104 యూనియన్ ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ 1104 యూనియన్ నిర్వహిస్తున్న ప్రపంచ కార్మిక మేడే దినోత్సావాల్లో పాల్గొనడం సంతోషకరంగా ఉందని విద్యుత్ కార్మికుల సమస్యలు పరిష్కరిం చడంలో ఎ.వి.ఇ.ఇ.య.-1104 యూనియన్ ప్రధానపాత్ర వహిస్తుందని అలాగే విద్యుత్ కార్మికుల సమస్యలు ఏవైనా ఉంటే నా దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి ఎల్లవేళలా కుషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో కూటమి ప్రభుత్వం ముందుంటుందని నూతన జిల్లాగా మార్కాపురం జిల్లాను తీసుకురావడంలో కార్మికులు తమ పాత్రను ప్రధానంగా పోషించాలని మార్కాపురం జిల్లాగా ఏర్పడం వలన కార్మికులకు, నిర ఎద్యోగులకు ఉపాధి అవకాశాలు మెరుగు అవుతాయని చెప్పారు. మేడే కార్మిక దినోత్సవం గురించి ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ప్రసంగించారు. విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజ నీర్ పి. నాగేశ్వరరావు మాట్లాడుతూ కార్మికుల నిరంతర పోరాడ ఫలితంగా 8 గంటల పని వేశలు వచ్చామని విద్యుత్ సంస్థ అభివృద్ధికి కార్మికులందరూ తమ విధులను నిర్వహించాల ని తెలిపారు. శ్రమ చేద్దాం, శ్రమను గుర్తిద్దాం, శ్రమను గౌరవిద్దాం మరియు కార్మికులు వారి హక్కులను గుర్తు చేసుకోవడం, సమాజానికి కార్మికులు చేసిన సేవలకు తగిన గుర్తిం పు ఇచ్చి వారిని సన్మానించడం మేడే రోజున నిర్వహించడం జరుగుతుందని మరియు కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో ఎ.పి.ఇ.ఇ.యు.-1104 యూనియన్ నిరంతర అలుపెరగని పోరాటాలు చేసిందని మరియు చేస్తుందని యూనియన్ డివిజన్ అధ్యక్ష కార్య దర్శులు కె. మల్లికార్జునరావు, సిహెచ్. రవికాంత్లు పేర్కొన్నారు. ఈ కార్మిక దినోత్సవానికి డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్.శియానాయక్, ఎ.ఇ. వై.నాగేంద్రరెడ్డి, యూనియన్ కార్యనిర్వహణ అధ్యక్షులు ఎస్. సుబ్బారెడ్డి, ఆర్గనేజింగ్ సెక్రటరీ షేక్. ఉస్మాన్, అదనపు కార్యదర్శి కందుల రవణారెడ్డి, యూనియన్ గౌరవ సలహాదారులు టి. చంద్రశేఖర్‌రెడ్డి, జె యూనియన్ కార్యవర్గ సభ్యులు, అధిక సంఖ్యలో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.



# చారిత్రాత్మకమైన దినంగా నిలిచే అమరావతి ప్రారంభోత్సవం

## వేలాదిగా తరలి వచ్చి అమరావతి సభను విజయవంతం చేయండి
## ఏపి పర్యాటక కార్పొరేషన్ ఛైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 1)**

ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ గురువారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో మాట్లాడుతూ శుక్రవారం అమరావతిలో జరగబోయే కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఒక చారిత్రాత్మక ఘట్టంగా నిలిచిపోతుంది," అని పేర్కొన్నారు. 2014లో నారా చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి, విశ్వమానవ దృష్టితో, అద్భుతమైన రాజధాని నిర్మాణానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. రైతుల నుంచి 34 వేల ఎకరాలు ఒక్క రూపాయి ఖర్చు లేకుండా స్వచ్ఛందంగా సమకూర్చుకోవడం దేశ చరిత్రలోనే ఒక అపూర్వ ఘట్టమని కొనియాడారు. అయితే 2019లో అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం అభివృద్ధిని, రాజధాని లక్ష్యాలను తుంగలో తొక్కి, మూడు రాజధానుల పేరుతో రాష్ట్రాన్ని భిన్నాభిప్రాయాల అగ్నిగుండంలా మార్చిందని విమర్శించారు. ఆ సమయంలో అభివృద్ధి పూర్తిగా అడ్డంకులకు గురైందన్నారు. పరిపక్వమైన ప్రజల తీర్పుతో, తెలివైన నిర్ణయంతో ప్రజలు మళ్లీ చంద్రబాబు నాయుడు ని అధికారంలోకి తీసుకురావడం ఒక సాహసోపేతమైన అడుగుగా పేర్కొన్నారు. బీజేపీ, జనసేన, తెలుగుదేశం కూటమిగా ఏర్పడి సాధించిన 164 సీట్లతో ప్రజలు అభివృద్ధిని కోరుకున్న తీరును ప్రశంసించారు. ఈ నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రేపు అమరావతిలో ప్రారంభించనున్న రూ. 49,000 కోట్ల విలువైన రాజధాని నిర్మాణ కార్యక్రమాలను చారిత్రాత్మక ఘట్టంగా అభివర్ణించారు. ఇందులో భాగంగా సచివాలయం, అసెంబ్లీ, హైకోర్టు, న్యాయమూర్తుల నివాసాలు, ఎమ్మెల్యే, ఎంఎల్సీల నివాస సముదాయాల వంటి అనేక నిర్మాణాలు ప్రారంభం కానున్నట్లు తెలిపారు. ఈ మహాప్రయోగానికి రాష్ట్ర నలుమూలల నుండి దాదాపు 5 లక్షలమంది ప్రజలు హాజరవుతారని తెలిపారు. ప్రకాశం జిల్లా నుంచి 8 నియోజకవర్గాల నుంచి 470 వాహనాలలో షుమారు 20,000 మంది పాల్గొంటారని వివరించారు. బీసీ జనగణనను చేపట్టిన కేంద్ర ప్రభుత్వానికి , దానికి సహకరించిన చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలియజేశారు. బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి ఇది మైలురాయి అని పేర్కొన్నారు. “తెలుగుదేశం అంటే బీసీలు , బీసీలు అంటే తెలుగుదేశం” అనే భావజాలంతో పార్టీ స్థాపితమైనప్పటి నుండి సాగుతున్న తాత్విక వైఖరికి ఇది నిదర్శనమని వ్యాఖ్యానించారు. ఇక కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని, కార్మిక సోదరులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ రేపటి కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# అమరావతికి వెళుతున్న ప్రజలకు ఎలాంటి అసౌకర్యం లేకుండా చూడాలి

## జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా







**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 1)**

రాజధాని అమరావతి నిర్మాణ పనుల పునఃప్రారంభ కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళ్తున్న ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చూడాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా చెప్పారు. వీరికి అవసరమైన తాత్కాలిక వసతి, అల్పాహారం అందించేందుకు విష్ణు ప్రియ కళ్యాణ మండపం, క్విజ్, రైజ్ కాలేజీలలో చేస్తున్న ఏర్పాట్లను జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల కృష్ణతో కలిసి గురువారం ఆమె పరిశీలించారు. అన్నమయ్య జిల్లా నుంచి 30 బస్సులలో 1500 మంది, కడప నుంచి 70 బస్సులలో 3000 మంది, తిరుపతి నుంచి 70 బస్సులలో 3000 మంది అమరావతికి వెళ్తున్నందున శుక్రవారం తెల్లవారు ఝూమున వీరు ఒంగోలుకు చేరుకుంటారు. కొంత విశ్రాంతి అనంతరం అల్పాహారం తిని అమరావతికి బయలుదేరి వెళతారు.అదే విధంగా ఒంగోలు మండలం నుంచి 2500 మంది, కొత్తపట్నం మండలం నుంచి 500 మంది మొత్తం 60 బస్సులలో వెళ్తారు. వీరి కోసం మినీ స్టేడియంలో బస్సులను, అల్పాహార ఏర్పాట్లను జిల్లా అధికారులు చేసారు. అల్పాహారంలో పులిహోర, అరటి పండు, వాటర్ బాటిల్స్ 2, బట్టర్ మిల్క్, ఓఆర్ఎస్ ప్యాకెట్లను అధికారులు సిద్ధం చేశారు. ప్రణాళిక ప్రకారం సకాలంలో బస్సులు బయలుదేరి వెళ్ళేలా చూడాలని ఒంగోలు ఆర్డీఓ లక్ష్మి ప్రసన్న, ఇతర అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

# వైవి సుబ్బారెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన చింతలచెరువు సత్యనారాయణరెడ్డి



**(షణ్ముఖ వెలుగు, కనిగిరి, మే 1)**

కనిగిరి నియోజకవర్గ వైసిపి సీనియర్ నాయకులు చింతలచెరువు సత్యనారాయణరెడ్డి మాజీ టీటీడీ చైర్మన్ వై వి సుబ్బారెడ్డి కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. హైదరబాదులోని వైవి సుబ్బారెడ్డి నివాసంలో గురువారం వైవి సుబ్బారెడ్డిని చింతలచెరువు సత్యనారాయణరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. వైవి సుబ్బారెడ్డి పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి వైవి సుబ్బారెడ్డి కి చింతలచెరువు సత్యనారాయణరెడ్డి కేక్ తినిపించారు. ఇలాంటి పుట్టిన రోజులు వై వి సుబ్బారెడ్డి మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ పిడిసిసి బ్యాంకు ఛైర్మన్ బన్ని, తదితరులు పాల్గొన్నారు.

# ప్రసన్న ఆంజనేయస్వామి ఏకశిలా విగ్రహ ప్రతిష్ట



**(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, మే 1)**

మండలంలోని నాగిరెడ్డి పాలెం గ్రామంలో గురువారం ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు అభయ ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా భక్తులు జై శ్రీరామ్, జై హనుమాన్ నినాదాలతో, భక్తులు హనుమాన్ చాలీసా పారాయణాలతో, గ్రామ ప్రారంభంలో 23 అడుగుల ప్రసన్న ఆంజనేయస్వామి వారి ఏకశిలా విగ్రహ ప్రతిష్ట జరిగింది. భక్తి శ్రద్ధలతో ఈ కార్యక్రమంలో మండలంలోని భక్తులు, గ్రామంలోని ప్రజలు పాల్గొని అన్నప్రసాదాలు స్వీకరించారు.



# కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు

**(షణ్ముఖ వెలుగు, వినుకొండ, మే 1)**







కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా ఎన్డీఏ ప్రభుత్వం పనిచేస్తుందని ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. ప్రపంచ కార్మికుల దినోత్సవం (మేడే) సందర్భంగా వినుకొండ పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద టిఎన్ టియుసి కార్యాలయంలో గురువారం ఉదయం జరిగిన మే డే వేడుకల్లో చీఫ్ విప్ జీవి ఆంజనేయులు ముఖ్యఅతిథిగా హాజరై కార్మిక సంఘం జెండా ఆవిష్కరణ చేసి కార్మికులకు మే డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల సమస్యలు పరిష్కార దిశగా సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఎన్డీఏ ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. కార్మికులకు ఇన్సూరెన్స్, వైద్య సదుపాయాలు అనేక సమస్యలను అధికమించేందుకు ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. గత వైసిపి ప్రభుత్వం కార్మికులను మోసం చేసిందని, కార్మిక హక్కులను కాలరాస్తూ కార్మిక సంక్షేమ బోర్డు నిధులను పక్కదో పట్టించి కార్మికులకు తీరని అన్యాయం చేసిందన్నారు. కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం నుండి అధికంగా నిధులు ఇచ్చి ఆదుకోవాల్సిది పోయి కార్మిక సంక్షేమ బోర్డు నిధులు కాజేసి కార్మిక కుటుంబాలకు గత వైసిపి ప్రభుత్వం తీరని అన్యాయం చేసిందన్నారు. కార్మికుల సంక్షేమానికి సీఎం చంద్రబాబు నాయుడు అనేక పథకాలు తీసుకొస్తున్నారని, ఎన్డీఏ ప్రభుత్వం కార్మికులకు అండగా ఉంటుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మక్కన మల్లికార్జునరావు, జనసేన నాయకులు కొణిజేటి నాగ శ్రీను రాయల్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణి చేసిన ఎమ్మెల్యే దామచర్ల







**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 1)**

ఒంగోలు నగరంలోని 47వ డివిజన్ లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణి కార్యక్రమంలో ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు స్వయంగా పాల్గొని లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పింఛన్లను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం, చంద్రబాబు నాయకత్వంలో పెంచిన ఎన్టీఆర్ భరోసా పింఛన్లను ఉదయం 7 గంటల నుండే పంపిణీ చేశామన్నారు. వృద్ధాప్య, వితంతు పింఛన్ దారులకు రూ.4 వేలు, వికలాంగులకు రూ.6 వేలు అందించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ కె వెంకటేశ్వరరావు, ప్రభుత్వ అధికారులు, టీడీపీ, కూటమి నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.